

కొండగట్టులో భక్తుల రద్దీ

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జగిత్యాల

ఆదివారం | 20-8-2017

కరువు కల్లోలం




శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

- ఎటు చూసినా బీడు భూములే
- 50ఏళ్ల క్రితం ఉత్తర తెలంగాణలో దుర్భర పరిస్థితులు
- ఉపాధి కోసం వలసలు
- శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో జీవితాల్లో వెలుగులు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ ప్రజలకు వరప్రదాయనిగా నిలిచింది. ఒకప్పుడు కరువు కాటకాలతో ఉన్న ఈ ప్రాంతం నేడు పచ్చదనం పరుచుని తెలంగాణ ధాన్యాగారంగా పేరుగాంచింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయగోదావరి జిల్లాల మాదిరిగా తెలంగాణలోని ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతాలైన కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి వరిసాగులో గుర్తింపు పొందాయి. ధాన్యరాశులు పండించిన శ్రీరాంసాగర్ నేడు నీరు లేక వెలవెలా పోతోంది. వర్షాభావ పరిస్థితులు, ఎగువన గోదావరిపై ప్రాజెక్టులు కట్టడంతో ఎస్సారెస్పీలోకి నీటి రాక తగ్గిపోయింది. ఈ స్థితిలో ప్రాజెక్టుకు పూర్వ వైభవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలతో 'పునర్జీవం' పేరుతో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఆగస్టు 10న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పోచంపాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణానికి ముందు, తర్వాత పరిస్థితులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం..

- మధ్యపేజీల్లో

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



గోదావరి నది

విస్తృతంగా వర్షాలు

- ఎడతెరపి లేకుండా కురుస్తున్న వాన
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- రోడ్లపైనుంచే ప్రవహించిన నీరు
- పలు చోట్ల విరిగిపడిన చెట్లు
- రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు

9

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



జగిత్యాలలోని పోచమ్మ వాడలో జలమయమైన వీధి

గణేశ్ నవరాత్రోత్సవాలకు

పకడ్బందీ ఏర్పాట్లు

- పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్
- జగిత్యాలలో శాంతి కమిటీ సమావేశం

20



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

అధ్యాపకులను

నియమించండి

- కొడిమ్యాల ఆదర్శ పాఠశాల ఎదుట విద్యార్థుల ఆందోళన
- పాఠాలు సాగడం లేదని నిరసన

3

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి



ఎంపీ కవిత చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్ శ్రీధర్

జగిత్యాల టౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జగిత్యాలకు చెందిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పిట్టల శ్రీధర్ ద్వితీయ బహుమతి దక్కించుకున్నాడు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో మురికి కాలువ నీటితో మొహం కడుక్కుంటున్న భిక్షగాడు ఫొటో ప్రదర్శించాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిజామాబాద్ ఎంపీ కవిత చేతులమీదుగా బహుమతి అందుకున్నాడు. సమాచార శాఖ వారు నిర్వహించిన పోటీల్లో కూడా శ్రీధర్‌కు కన్సోలేషన్ బహుమతి లభించగా, అల్లం నారాయణ, కమిషనర్ నవీన్ మిట్టల్ చేతులమీదుగా బహుమతి అందుకున్నాడు.



అల్లం నారాయణ, నవీన్‌మిట్టల్ చేతుల మీదుగా కన్సోలేషన్ బహుమతి



బహుమతికి ఎంపికైన ఫొటో

జిల్లా కీర్తి చంద్రికలకు

అద్దం పట్టిన కరీణ్ణగర ప్రశస్తిః

● కవి, రచయిత డాక్టర్ తత్వాది



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్ : సాహిత్యాభిరుచితో పాటు అభినివేశం గల డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంఏ, ఎంఫిల్, తెలుగు విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టాను పొందారు. హైదరాబాద్ స్టేట్ తెలుగు - కన్నడ కథలు తులనాత్మక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేశారు. మాట్లాడే చెట్టు పేరుతో నానీల కవితా సంపుటిని ప్రచురించారు. కన్నడ భాష నుంచి తెలుగులోకి కథలను అనువదించారు. ఎన్నో సాహిత్య సమావేశాల్లో కవితా గోష్టుల్లో పాల్గొని విస్తృతోపన్యాసాలు, కవితా పఠనాలు చేశారు. తనకు నచ్చిన పుస్తకం శ్రీభాష్యం విజయసారథి రాసిన కరీణ్ణగర జిల్లా ప్రశస్తిః అంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

నాకు నచ్చిన పుస్తకం

కరీంనగర్‌కు చెందిన శ్రీభాష్యం విజయసారథి సంస్కృతాంధ్ర ఉర్దూ భాషల్లో గొప్ప పండితులు. ఆయనకు వేదశాస్త్ర పురాణ ఇతిహాసాదుల్లో జ్యోతిషవాస్తు ఆగమ శాస్త్రాల్లో అపార ప్రజ్ఞ ఉంది. మందాకిని, భారతభారతి, మనోరమ, ప్రవీణ భారతమ్ వంటి శతాధిక సంస్కృత కావ్యాలు రాసిన ఆయన కరీణ్ణగర జిల్లా ప్రశస్థిః అంటూ ఉమ్మడి జిల్లా గురించి రాసిన పుస్తకం ఎంతో బాగుంది. సంస్కృత భాషలోనే ఉన్నా తెలుగులిపితో సామాన్య పాఠకులకు అర్థమయ్యేలా గానానికి అనుకూలంగా ఉంది. 2008లో దీన్ని శాతవాహన కళోత్సవాల్లో అప్పటి కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందులో శాతవాహన చక్రవర్తుల శౌర్య పరాక్రమాలను, కళా సాహిత్య అంశాలను, ఆ కాలం నాటి విశేషాలను తెలియజేశారు. కోటిలింగాల, ధూళికట్ట, నగునూరు, పెద్ద బొంకూరు వంటి చారిత్రక స్థలాల ప్రస్తావన కూడా ఉంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తరించిన బొగ్గు గనులు, విద్యుదుత్పత్తి కేంద్రాల విషయం ఉంది. శ్రీరాంసాగర్, మానేరు నీరు ద్వారా పండే వ్యవసాయ వికాసం ఉంది. దేశ వ్యాప్తంగా విభిన్న రంగాలకు చెందిన జిల్లా వాసుల వల్ల మన గౌరవ మర్యాదలు పెరిగినాయని, వారంతా కరీంనగర్ సంపద అంటారు కవి. వేములవాడ, కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు, కొత్తకొండ, నంబులాద్రి, తదితర ఆధ్యాత్మిక కేంద్రాలైన ఆలయాలను తన కవితామతల్లి స్పృశించింది. అనుష్టుప్, శార్దూల, వంశస్థ తదితర వృత్తాలతో అలవోకగా సులభంగా భావావిష్కరణ చేశారు. కలెక్టర్ పదాన్ని గొప్ప సమాహృత్‌గా, బొగ్గు గనులను కాలకార్త స్వరాకర గుహ అని, ఇండస్ట్రీ పదాన్ని ఇంద్రశ్రియః అని, వకీల్ పదాని వాక్కీలాః అని సంస్కృతీకరించడం కవి ప్రతిభకు నిదర్శనం. జిల్లా ప్రశస్తి, కీర్తి చంద్రికలకు అద్దం పడుతున్న ఈ పుస్తకం అందరు చదువగలిగిందే.



కరీణ్ణగర జిల్లా ప్రశస్తిః పుస్తకం

కనువిందు చేస్తున్న 'బొమ్మలమ్మ' గుట్ట



● అందాలను ఆస్వాదిస్తున్న సందర్శకులు ● పచ్చదనంతో అలరారుతున్న చారిత్రక క్షేత్రం



గుట్టపై కొలువుదీరిన విగ్రహాలు



ఏ కాలంలోనూ ఎండిపోకుండా ఉండే ధర్మగుండం

గంగాధర : బొమ్మలమ్మ గుట్ట.. తొలి కంద పద్యానికి నిలయం.. జైనుల చరిత్రను చాటే శిలా సంపద.. గంగాధర మండలం కురిక్యాల, కొండన్నపల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న ఈ గుట్ట ప్రస్తుతం పచ్చదనంతో చూపరులకు కనువిందు చేస్తోంది. క్రీ.శ 946 లో జైనుల చారిత్రక ఆధారాలు, ఆనవాళ్లను తెలిపే అనేక కళా ఖండాలు బొమ్మలమ్మ గుట్టపై ఉన్నాయి. చాళుక్య రాజు అరకేసరి ఆస్థాన కవి, పంప మహాకవి సోదరుడైన జైన వల్లభుడు తెలుగు, కన్నడ, సంస్కృత భాషల శాసనాలను గుట్టపై చెక్కించినట్టు చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. ఆనాడు బొమ్మలమ్మ గుట్టపై చెక్కిన శాసనాలే తెలుగుతో తొలి కంద పద్యాలని చరిత్రకారులు తేల్చారు. నాడు చెక్కిన శాసనాలు నేటికి శిలలపై చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఈ శాసనాలతోపాటు వేములవాడ చాళుక్యరాజు ప్రోత్సాహంతో ఇక్కడ జైనవల్లభుడు గండశిలపై జైన యక్షిణి, భరత, బాహుబలి, జైనమత స్థాపకుడు వృషభ దేవుడి విగ్రహాలు చెక్కాడు. ఈ గుట్టపై ఉద్యాన వనం, క్షేత్రం ఉన్న ఆధారాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి వేములవాడకు సొరంగ మార్గం ఉన్నట్టు పూర్వీకులు చెబుతారు. కరీంనగర్, జగిత్యాల ప్రధాన రహదారిని ఆనుకుని కొద్ది దూరంలో విశాలమైన బొమ్మలమ్మ గుట్ట కనువిందు చేస్తూ కనిపిస్తుంది. జైనవల్లభుడు తమ ఉనికి ని చాటుకోవడానికి గండ శిలలపై యక్షిణి, భరత, బహుబలి, జైనమత స్థాపకుడు వృషభ దేవుడి విగ్రహాలు చెక్కడం వల్ల బొమ్మలమ్మ గుట్టగా పిలుస్తారు..

● పెరిగిన సందర్శకుల తాకిడి...

పచ్చదనం పరుచుకుని చూడముచ్చటగా కనువిందు చేస్తున్న బొమ్మలమ్మ గుట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. ఆహ్లాదాన్ని కలిగించేలా పచ్చని చెట్లతో అలరారుతున్న గుట్టపై ఉన్న శిలా సంపద, శాసనాలు, శిలలపై చెక్కిన బొమ్మలమ్మ, భరత, బాహుబలి, యక్షిణి చిత్రాలు, చూడ ముచ్చటగా ఉన్న అందాలు సందర్శకులకు ఆకట్టుకుంటున్నాయి. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ గుట్టను అభి వృద్ధి చేయాలని అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

13 వ ఆర్థిక సంఘం నిధుల క్రింద 10 లక్షల రూపాయలను కేటాయించారు. దీంతో గుట్టపైకి వెళ్లే మెట్ల మార్గం కొంత దూరం పూర్తి అయ్యిందే తప్పాపెద్దగా అభివృద్ధి జరిగింది లేదు. భావితరాలకు చారిత్రక నేపథ్యాన్ని అందించే బొమ్మలమ్మ గుట్టను ప్రభు త్వం పర్యాటక క్షేత్రంగా ప్రకటించి అభివృద్ధి చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



గుట్టపై నుండి తిలకిస్తే కనిపిస్తున్న పచ్చదనం పరుచుకున్న అందాలు



మెట్లపై నుంచి దిగి వెళ్తున్న సందర్శకులు

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత పైపులైన్లు, నల్లాల బిగింపు పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పనులను వేగంగా పూర్తి చేయుటకు ఎక్కువ మంది కాంట్రాక్టర్లను గుర్తించి మిగిలిన పనులు చేయుటకు అగ్రిమెంట్లు చేసుకోవాలని అన్నారు. అందుకు ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్‌లు ఇచ్చి డిసెంబర్ 31 వరకు నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రాంచందర్, డిప్యూటీ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలను నమోదు చేయాలి

● డీఈవో వెంకటేశ్వర్లు

జగిత్యాల అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థుల వివరాలను చైల్డ్‌ఇన్ఫోలో నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ అండ్ డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు విద్యార్థుల ఆధార్ నెంబర్‌లను నమోదు చేయాలన్నారు. వివరాలు నమోదు చేయని వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాజరు రిజిస్టర్స్ జిరాక్స్ కాపీలను ఎమ్మార్సీల్లో ఈ నెల 21వ తేదీలోపు అందించాలన్నారు.

అధ్యాపకులను నియమించాలని విద్యార్థుల ఆందోళన

కొడిమ్యాల: మండల కేంద్రం కొడిమ్యాలలోని ఆదర్శ పాఠశాల గేటు ఎదుట శనివారం సుమారు 40 మంది విద్యార్థులు అధ్యాపకులను నియమించాలని విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తరగతులు ప్రారంభమై రెండు నెలలు గడిచినా తమకు సిలబస్ చెప్పటానికి అధ్యాపకులు లేక పోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. అధ్యాపకుల నియామకం చేయనట్లయితె తమ టీసీలను ఇవ్వాలని వారు కోరారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఆదర్శ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కైలసాని సత్యనారాయణ, కొడిమ్యాల మండల భజరంగ్‌ధళ్ నాయకుడు ఎర్రోజు శ్రీనివాసాచారి, మాజీ కమిటీ అధ్యక్షుడు సత్యంలు సంఘీబావం ప్రకటించారు. విద్యార్థులు ఆందోళనను విరమించాలని, అధ్యాపకుల నియామకానికి కృషి చేస్తామని కమిటీ సభ్యుడు సత్యనారాయణ హామీ ఇచ్చి ఆందోళనను విరమింపజేశారు. సమాచారమందుకున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ త్వరలో ఫిజిక్స్ సబ్జెక్టుకు, మరో ఇద్దరు అధ్యాపకులను నియామకం చేస్తామన్నారు.

రైతులను తప్పుదోవ పట్టించడానికే రాస్తారోకో

● ఎంపీపీ స్వర్ణలతరాజనర్సింగరావు



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ స్వర్ణలతరాజనర్సింగరావు

కొడిమ్యాల: పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపటంలేదని రైతులను ప్రతిపక్ష నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఎంపీపీ స్వర్ణలతరాజనర్సింగరావు అన్నారు. కొడిమ్యాల మైసమ్మ చెరువు సమీపంలో పోతారం చెరువులోకి నీటిని పంపించే పంప్ హౌజ్ పనులను మండల టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికే పంప్‌హౌజ్ వద్ద, పూడూర్ రోడ్‌పై రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు తిర్మాలాపూర్ సింగిల్ విండో చైర్మెన్ కృష్ణారావు మాట్లాడుతూ పంప్‌హౌజ్ పనులు దగ్గర పడ్డాయని, విద్యుత్ పనులు పూర్తికాగానె పోతారం చెరువులోకి నీటిని పంపించడం జరుతుందన్నారు. మండలానికి ఇతర పార్టీల నాయకులు చుట్టపుచూపుగా వస్తూ రైతులను రాస్తారోకో పేరిట ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్, నర్సింహరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, నసీరొద్దీన్, హరెందర్, అశోక్, లక్ష్మీనర్సయ్య, పర్షరాములు, లింగయ్య, నర్సయ్య, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మహా పాదయాత్రను విజయవంతం చేయండి'

కొడిమ్యాల: ఎల్లంపెల్లి నీటితో మండలంలోని పోతారం చెరువును నింపాలని కోరుతూ ఆదివారం తలపెట్టిన మహా పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అఖిల పక్షం నాయకులు కోరారు. శనివారం చొప్పదండి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మేడిపెల్లి సత్యం బీజేపీ, బీజేవైఎం, టీడీపీ నాయకులతో కొడిమ్యాలలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహా పాదయాత్రలో పార్టీలకతీతంగా కొడిమ్యాల, మల్యాల మండలాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు నర్సాగౌడ్, కర్ణాచారి, రమేష్, బీజేవైఎం నాయకుడు సామల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



అధికారులు పట్టుకున్న అక్రమ కలప వాహనం

ధర్మపురి: మండల కేంద్రంలో కారులో అక్రమంగా తరలిస్తున్న కలపను శుక్రవారం రాత్రి అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. నిర్మల్ జిల్లా అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా కలపను జగిత్యాల జిల్లా కమ్మునూర్ వంతెన మీదుగా తీసుకు వచ్చారు. అనంతరం కారు (ఏపీ 15 ఎస్-1469)లో లోడ్ చేసి రాయపట్నం వైపు తీసుకు వెళ్తుండగా అందిన సమాచారం మేరకు అధికారులు నిఘావేసి కారును పట్టుకొని ఐదు టేకు దుంగలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.18,143 ఉంటుందని అధికారులు తెలిపారు. కలపను పట్టుకున్న వారిలో నేరెళ్ల అటవీ సెక్షన్ అధికారి సురేందర్, తుమ్మెనాల అటవీ బీట్ అధికారి మల్లేశం ఉన్నారు.

వ్యాన్‌టైర్ బ్లాస్ట్..

● లారీకి ఢీకొని ఇద్దరికి గాయాలు

మల్యాల: కరీంనగర్-జగిత్యాల మార్గంలోని కొండగట్టు స్టేజీ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి ఓమ్ని వ్యాన్ టైర్ పగిలింది. రహదారిపై వెళ్తుండగా టైర్ పగులడంతో అదుపుతప్పిన వ్యాన్ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. దీంతో వ్యాన్‌లోని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికలు వారిని ఆసుపత్రికి తరలించారు.

గణేష్ మండపాల విద్యుత్ వినియోగానికి అనుమతి తీసుకోవాలి..

● ఏడీఈ అనిల్‌కుమార్

జగిత్యాల అర్బన్: వినాయక పండగను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు విద్యుత్‌ను వినియోగించుకోవడానికి ఉత్సవ కమిటీ సభ్యులు విద్యుత్ చార్జీలను చెల్లించాలని ఏడీఈ అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల సబ్ డివిజన్ పరిధిలోని జగిత్యాల బల్దియాతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ఉత్సవ కమిటీ సభ్యులు ఈ నిబంధనను ఖచ్చితంగా పాటించాలన్నారు. మండప నిర్వాహకులు ముందస్తుగా అనుమతి తీసుకుని ఒక కిలోవాట్‌కు రూ.1,406 చొప్పున, 1.5 కిలో వాట్‌కు రూ.2,085, 2 కెవీకి రూ.2,745 చొప్పున చెల్లించాలని పేర్కొన్నారు. 2 కేవీకి పై నుంచి ప్రతి కిలో వాట్‌కు రూ.1,406 చొప్పున చెల్లించాలని అన్నారు. అక్రమంగా విద్యుత్‌ను వినియోగంచుకుంటే సెక్షన్ 135 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

JAGTIAL MUNICIPALITY
"e" procurement Notice
NIT No. 1504/MCJ/E1/MGF/2017, Dt: 19-08-2017
No. of Works: (88) Works, Name of the work:-
Construction of CC Roads, CC Drains, other General works in Jagtial Municipality Under Municipal General Funds

Total Estimate Value	: Rs. 242.02 Lakhs
Bid Document Downloading Start Date	: 21-08-2017 at 11:00 AM
Last Date & Time of Online submission of bids	: 06-09-2017 at 04:30 PM
Price Bid Opening date	: 07-09-2017 at 11:00 AM

Further details can be seen at "e"procurement www.eprocurement.gov.in

Sd/- Commissioner, Jagtial Municipality

శిక్షణకు 36మంది ఎంపిక

మల్యాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కంప్యూటర్స్, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర 43రకాల వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ కోసం శనివారం మల్యాలలో మల్యాల, పెగడ పల్లి మండలాల నిరుద్యోగ యువత కోసం నిర్వ హించిన జాబ్‌మేళాలో 36మందిని ఎంపిక చేశారు. మల్యాల మండలం నుంచి 28, పెగడపల్లి మండలం నుంచి 8మంది హాజరయ్యారు. వీరికి శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐకేపీ ఏపీఎం చినరాజయ్య తెలిపారు.

ఆరోగ్య కేంద్రంలో ఆధునిక వసతులు

● వైద్యులు, సిబ్బంది కొరత వల్ల ఇబ్బందులు

ధర్మపురి: ధర్మపురి యుపీహెచ్‌సీలో ఆధునిక వసతులు ఉన్నా, వైద్యులు, సిబ్బంది కొరత వల్ల రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం జ్వర పీడితులు వైద్యుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. ఈ యుపీహెచ్‌సీ ధర్మపురి చుట్టు పక్క గ్రామాలకు ఎంతో సౌకర్యంగా ఉంది. వైద్యుల కొరత వల్ల నిత్యం రోగులకు సరియైన సమయంలో వైద్య సేవలు పొందలేక పోతున్నారు. దీనిలో ఆరుగురు వైద్యులు ఉన్నారు. ప్రస్తుతం వైద్యులు శ్రీవతి, రాధిక, వినయ్ మాత్రమే షిఫ్టు పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నారు. వైద్యురాలు వరోధిని సెలవు పెట్టి వెళ్లారు. ఇద్దరు వైద్యులు ఇందు, శ్రీకాంత్ మాత్రం గొల్లపల్లి, మేడిపల్లి పీహెచ్‌సీలకు డిప్యూటేషన్ పైన వెళ్లడం ఇబ్బందిగా మారింది. అనేక మంది రోగులు సకాలంలో చికిత్స పొందలేక పోతున్నారు.


ధర్మపురి యుపీహెచ్‌సీ

● పోస్టులు ఖాళీలు

యుపీహెచ్‌సీలో ఆరుగురు వైద్యుల పోస్టులు ఉన్నాయి. ఇందులో ముగ్గురు విధులు నిర్వర్తిస్తుండగా, ఒకరు సెలవు పెట్టి వెళ్లగా ఇద్దరు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఆరుగురు స్టాఫ్ నర్సులు పోస్టులు ఉండగా ఒకరు కరీంనగర్‌కు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఒకలో ఏఎన్ఎం పోస్టులు 14 ఉండగా 5 పోస్టులు ఖాళీ ఉన్నాయి. రెండో ఏఎన్ఎం పోస్టులు 14 ఉండగా ఒక పోస్టు ఖాళీ ఉంది. హెల్త్ అసిస్టెంట్ పోస్టులు 6 ఉండగా 4 ఖాళీలు ఉన్నాయి. హెల్త్ సూపర్‌వైజర్లు(మహిళా) 2 పోస్టులు ఉండగా ఒకటి ఖాళీ ఉంది. అటెండర్ పోస్టులు 2 ఉండగా ఒకటి ఖాళీ ఉంది.

గైనకాలజిస్ట్ లేక ఇబ్బందులు

యుపీహెచ్‌సీలో గైనకాలజిస్ట్ లేక పోవటం వల్ల గర్భిణీలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ ఆధునిక వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్ నిర్మించారు. రాయికల్ నుంచి వైద్యురాలు చైతన్యసుధ వచ్చి ఆపరేషన్లు చేస్తుంది. ప్రభుత్వం స్పందించి వెంటనే పూర్తి స్థాయిలో డాక్టర్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.


యుపీహెచ్‌సీలో నూతన ఆపరేషన్ థియేటర్

సిబ్బంది కొరత తీర్చాలి
సంగనభట్ల దినేష్, ధర్మపురి ఎంపీటీసీ



యుపీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది కొరత తీర్చాలి. డిప్యుటేషన్‌పై వెళ్లిన వైద్యులను తిరిగి ఇక్కడికి రప్పించాలి. గర్భిణీల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఒక గైనకాలజిస్ట్ పోస్టు మంజూరు చేయాలి. సీజన్ వ్యాధులు ప్రబలితే రోగులకు ఇబ్బందులు కలుగనీయకుండా ముందస్తుగా వైద్యులు, సిబ్బంది కొరత తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

వైద్యుల కొరత వల్ల డిప్యూటేషన్‌పై పంపించాం
డాక్టర్ ముస్కు జైపాల్‌రెడ్డి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో



గొల్లపల్లి, మేడిపల్లి పీహెచ్‌సీలో వైద్యుల కొరత వల్ల ధర్మపురి నుంచి ఇద్దరు వైద్యులను డిప్యూటేషన్‌పై పంపించాం త్వరలో వైద్యులను తిరిగి రప్పిస్తాం. ప్రస్తుతం రోగులకు ఇబ్బందులు కలుగకుండా డ్యూటీ వైద్యులు సేవలు అందిస్తున్నారు. గైనాకాలజిస్ట్ పోస్టు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం వేరే చోట నుంచి గైనాకాలజిస్ట్ ఇక్కడికి వచ్చి గర్భిణీలకు తగు వైద్య సేవలు అందిస్తుంది.

హరిత మిత్ర అవార్డ్ గ్రహీతలకు సన్మానం


హరిత మిత్ర అవార్డ్ గ్రహీతలను సన్మానిస్తున్న పలువురు

కొడిమ్యాల: మండలం నుంచి హరిత మిత్ర అవార్డును పొందిన ఐదుగురిని శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మెన్ పునుగోటి కృష్ణారావు, రాంసాగర్ సర్పంచ్ పుట్ట గంగాధర్, ఎంపీడీవో బుద్ధి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వంశీకృష్ణ, సీహెచ్‌వో నర్సయ్యలను సన్మానించారు.కార్యక్రమంలోఎంపీపీ స్వర్ణలతరాజనర్సింగరావు, సూపరిండెంట్ వెంకటేశం, సీనియర్ సహాయకుడు వెంకటరమణ, ఏఈఈ జబ్బర్, ఎంసీవో జలేందర్, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్, మల్లేశం, టీఆరెస్ నాయకులు నర్సింహరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, హరేందర్, బుచ్చిరాములు, అశోక్, పర్శరాములు, శ్రీనివాస్, సురేష్, నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన సర్పంచ్


పూజ నిర్వహిస్తున్న సర్పంచ్ ఎంపీటీసీ

కొడిమ్యాల : పూడూర్ గ్రామంలో సుమారు 12 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ చింతపంటి పద్మఅయిలయ్యలు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోతె మల్లారెడ్డి, ఎంపీటీసీ కుంట కృష్ణవేణీ అశోక్, కార్యదర్శి రాంకిషన్‌రావు, బీజేపీ నాయకులు రేకులపెల్లి రవిందర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, మాజీ సర్పంచ్ వొల్లాల లింగాగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తపాల ఉద్యోగుల వంటావార్పు


మల్యాలలో వంటావార్పు చేస్తున్న ఉద్యోగులు

మల్యాల : గ్రామీణ తపాల ఉద్యోగులు నాలుగు రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మల్యాలలోని తపాల కార్యాలయం ముందు వంటావార్పుతో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. బొజ్జ నర్సయ్య, రాజేంద్రప్రసాద్, చాంద్, సర్వర్‌పాషా, రమ్య, మమత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

హలో మాల.. చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కారణ

గొల్లపల్లి : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 24, 25 తేదీలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే హలో మాల.. ఛలో ధర్నా ఢిల్లీ పోస్టర్‌ను మల్లన్నపేట అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మాలమహానాడు సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కడమండ వెంకటి ప్రధాన కార్యదర్శి జనుప వెంకటేశ్, ఉపాధ్యక్షుడు తౌట్ రెడ్డి, నాయకులు శంకర్, వినోద్, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

పాఠశాలను సందర్శించిన

సెక్టోరల్ బృందం

కొడిమ్యాల : నాచుపెల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా సెక్టోరల్ బృందం సభ్యులు బాలకిషన్, ఆనందంలు పరిశీలించారు. లర్నింగ్‌ఎలాయిన్స్‌మెంట్ (ఎల్‌ఈపీ) ప్రోగ్రాం, 3ఆర్‌ఎస్, నిర్వహణ విధానం బేసిక్ లైన్ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి బోధించడం పై శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల ప్రగతి, రిజిష్టర్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హరికృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు ఉషావాణి ఉన్నారు.

సెప్టెంబర్ ఒకటిన

సామూహిక సెలవుకు నిర్ణయం

కొడిమ్యాల: సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ ఒక్కటిన సామూహిక సెలవుకు నిర్ణయం తీసుకొని శనివారం కొడిమ్యాల ఎంపీడీవో రమేష్‌కు వినతి పత్రం అందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో గాదె వెంకటేష్, మహేష్, సతీష్, అరుణ్‌కుమార్, అశోక్, సంతోష్‌కుమార్, రాంప్రసాద్, తదితరులు ఉన్నారు.

పూడూర్‌లో వైభవంగా

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కొడిమ్యాల: పూడూర్ గ్రామంలో శనివారం శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన ను పండితులు చేసారు. ఆలయ జీర్ణోద్ధరణ పూజలను రెండు రోజులు పండితులు చేసారు. మహిళలు పూజలో పాల్గొన్నారు. రోటిగూడెం మౌనస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

గౌరాపూర్ గ్రామానికి చెందిన బండ రవీందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం చేసారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మఅయిలయ్య, నాయకులు రామస్వామి, రాంరెడ్డి, రఘు, లింగాగౌడ్, లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, సందీప్, సతీష్‌రావు, ప్రజాప్రతినిదులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే


మల్యాలలో కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు


ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న సభ్యులు

మల్యాల: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం మల్యాలలో ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గడుగు రవి, గంగాధర్, రాజశేఖర్, శ్రీకాంత్, చాంద్‌పాషా, శంకర్‌లు పాల్గొన్నారు.

ధర్మపురిలో..

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని టిటిడీ ధర్మశాల ఆవరణలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల, ధర్మపురి పట్టణాలకు చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్లు అయిన జక్కని సుధాకర్, తోట రవీందర్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వడ్లూరి రవీందర్, కొత్తపెల్లి కిషన్, వంగల రవీందర్, ఉత్తెం పెద్దన్న, టి. రవీందర్, శ్రీనివాస్, మల్లేషం, రాంబాబు, శేఖర్, లక్ష్మణ్, ధర్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో..

మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వెల్గటూర్‌లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఫోటో గ్రాఫర్ సంఘం గౌరవ అధ్యక్షుడు తిప్పర్తి రామస్వామిని, మహిళా ఫోటో గ్రాఫర్ కళ్యాణం లక్ష్మిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ రాజేష్ చేతుల మీదుగా రేట్ల పట్టికను సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండారి సహదేవ్, ప్రధాన కార్యదర్శి కిన్నెర కనకరాజు, బద్దపురి భూమయ్య, సత్యం, తిప్పర్తి సీతారాములు, గొల్లపెల్లి రవీందర్, పస్తం సురేష్, పురాణం సంపత్, జెట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్లాల శీనన్న సేవా సమితి ఆధ్వర్యంలో మైక్‌సెట్ అందజేత

ధర్మపురి: నక్కలపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి సభ్యుడు రూ. 11,500 విలువ గల మైక్‌సెట్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తేజో సంపత్తిని పెంపొందించే దిశగా ఉన్నత విద్యాభ్యాసం గురించి దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో మంచి మార్కులు సాధిస్తే తనవంతు ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగిలి లక్ష్మి, ప్రిన్సిపాల్, సామాజిక సేవకులు ముప్పిడి జలందర్, గుడూరి శేఖర్, ఉపాధ్యాయులు భూముల రాజేష్, బీరం రాజేష్ పాల్గొన్నారు.


మైక్‌సెట్ అందజేస్తున్న డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే వేడుకలు

మెట్‌పల్లి: పట్టణంలో శనివారం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. స్థానిక వీడియో, ఫొటోగ్రాఫర్లలో సీనియర్లు పలువురిని పూల మాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్‌తో పాటు మెట్‌పల్లి ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.


మెట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు


ఇబ్రహీంపట్నంలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు


మల్లాపూర్‌లో ఫొటోగ్రాఫర్‌ను సన్మానిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నంలో...

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఎస్ఐ రామ్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ మండల సభ్యులు, ఫొటోగ్రాఫర్లు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో..

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు బైక్ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఫొటోగ్రాఫర్లను పలువురు నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ'


మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి-సహదేవ్

మెట్‌పల్లి: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి-సహదేవ్ అన్నారు. శనివారం పట్టణంలోని రెండో వార్డులో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్ మొక్కలు నాటిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, వార్డు కౌన్సిలర్ గజం లక్ష్మీ - రవికాంత్, నాయకులు మర్రి సహదేవ్, గజం రవి, ఆనంద్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది నాగేశ్, ముజీబ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

'విస్తృతంగా మొక్కలు నాటాలి'

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని ఏపీడీ సుందర వరదరాజన్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ పలు సూచనలు చేశారు. ఈ నెల 24న రెండు లక్షల మొక్కలను నాటేందుకు ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ స్వరూప, గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన కాంగ్రెస్ నాయకుల రిలే దీక్ష


రిలే దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మెట్‌పల్లి: ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్ష శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. దీక్షలో కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించాలి'

మెట్‌పల్లి: తమ గ్రామంలో అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయించాలని కోరుతూ మండలంలోని వెంకట్రావుపేట సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి శనివారం మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీకి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముషారఫ్ అలీని సర్పంచ్ కలిసి సమస్యను విన్నవించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. సమగ్ర పరిశీలన జరిపి ఇళ్లను మంజూరు చేయించాలని కోరారు.

పూడూర్‌లో వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కొడిమ్యాల: పూడూర్ గ్రామంలో శనివారం శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ను పండితులు చేసారు. ఆలయ జీర్ణోద్ధరణ పూజలను రెండు రోజులు పండితులు చేసారు. మహిళలు పూజలో పాల్గొన్నారు. రోటిగూడెం మౌనస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. గౌరాపూర్ గ్రామానికి చెందిన బండ రవీందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం చేసారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మఅయిలయ్య, నాయకులు రామస్వామి, రాంరెడ్డి, రఘు, లింగాగౌడ్, లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, సందీప్, సతీష్‌రావు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం


మెట్‌పల్లి బస్టాండు వద్ద నిలిచిన వర్షపు నీరు

మెట్‌పల్లి: మెట్‌పల్లిలో శనివారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సుమారు అయిదు గంటల పాటు కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కాలనీల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. ప్రధాన రహదారులపై మురికి కాలువలు వర్షపు నీటితో పొంగిపొర్లాయి. పట్టణంలోని కూరగాయల మార్కెట్, చైతన్య నగర్, కళానగర్, రాంనగర్, గాజులపేట, టీడీ కాలనీ, ఐవీ కాలనీ, దీన్‌దయాల్ నగర్‌లలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. సీజన్‌లో చాలా రోజులకు వర్షం కురవడంతో జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెట్‌పల్లి మండలంలో...

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. పంట పొలాలు వర్షపు నీటితో నిండుకున్నాయి. సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

ఇబ్రహీంపట్నంలో...

ఇబ్రహీంపట్నం: మండలంలో శనివారం సుమారు నాలుగు గంటల పాటు వర్షం కురిసింది. దీంతో పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచింది.

కాగా గత కొన్ని రోజులుగా వర్షాలు పడక రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. సుమారు నెల రోజుల తరువాత వర్షం కురవడంతో ఆనందోత్సవాలు వ్యక్తమవుతున్నాయి.

మల్లాపూర్‌లో...

మల్లాపూర్: మండలంలోని గ్రామాల్లో శనివారం వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లోని పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచింది. గత కొన్ని రోజులుగా వర్షాలు లేకపోవడంతో నిరాశకు గురైన జనం వర్షంతో సంబరపడ్డారు.

ప్రమాదకరం ఈ మూలమలుపు


వెల్లుల్లలో ఉన్న ప్రమాదకర మూలమలుపు

మెట్‌పల్లి: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా మారింది. వెల్లుల్ల నుంచి జగ్గసాగర్ వైపునకు వెళ్లే ఈ రహదారిపై గల మూలమలుపుతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు సైతం ఏర్పాటు చేయలేదు. మూలమలుపు వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి

మల్లాపూర్: యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా జవిడి రాజారెడ్డిని నియమించినట్లు శనివారం టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు.

'ఈ-సర్వీస్' వెబ్‌సైట్ ప్రారంభం

మెట్‌పల్లి: మెట్‌పల్లిలో 'ఈ-సర్వీస్' వెబ్‌సైట్‌ను శనివారం నిర్వాహకులు ప్రారంభించారు. రెంటల్స్, బిజినెస్, ఉద్యోగం తదితర మల్టీ సర్వీసెస్‌కు సంబంధించిన సమాచారాన్ని పొందుపరుస్తూ వెబ్‌సైట్‌ను రూపొందించారు. సామాన్యులకు ఉపయోగపడే విధంగా వెబ్‌సైట్ రూపొందించినట్లు నిర్వాహకులు ప్రభురాజ్ వినయ్‌కుమార్, భరద్వాజ్‌లు పేర్కొన్నారు.

హలో మాల.. చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

గొల్లపల్లి: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 24, 25 తేదీలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే హలో మాల.. చలో ధర్నా ఢిల్లీ పోస్టర్‌ను మల్లన్నపేట అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మాలమహానాడు సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కడమండ వెంకటి ప్రధాన కార్యదర్శి జనుప వెంకటేశ్, ఉపాధ్యక్షుడు తౌట్ రెడ్డి, నాయకులు శంకర్, వినోద్, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అజయ్‌కుమార్


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మట్టి విగ్రహాలనే ప్రతి ఒక్కరూ పూజించాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎలుగందుల అజయ్‌కుమార్ కోరారు. శనివారం పట్టణంలో ఐవీఎఫ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రచారంపై రూపొందించిన ప్రత్యేక వాల్‌పోస్టర్లను తహసీల్దార్ సుగుణాకర్ రెడ్డిచే ఆవిష్కరింపజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అజయ్‌కుమార్ మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణం మరింత దెబ్బతింటోందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహాజాన్ శివకుమార్, కోట కిరణ్‌కుమార్, పుల్లూరి నవీన్‌కుమార్, అశ్విన్, సంతోష్, ముక్క కృష్ణభరత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం పూర్తి .. ప్రారంభంలో జాప్యం

నెలలు గడుస్తున్నా తెరుచుకోని ప్రభుత్వ వైద్యశాల

రాయికల్: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సత్వర వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభానికి నోచుకోవడంలేదు. భవన నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యంతో వినియోగంలోకి తీసుకు రావడంలేదని ప్రజలు మండిపడుతున్నారు.

మండలంలోని 27గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రే పెద్ద దిక్కు. మారుమూల గ్రామాలు, తండాలు సుమారు 15 నుంచి 20కిలోమీటర్ల దూరంలో ఉండడం అత్యవసర సమయాల్లో సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో వైద్యసేవలు సకాలంలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ఒడ్డెలింగాపూర్ గ్రామంలో 2013లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభు త్వం మంజూరు చేసింది. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. 2014 ఫిబ్రవరిలో అప్పటి ఎమ్మె ల్యే రమణ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. పనులు సకాలంలో పూర్తి అయినప్పటికి ఆరో గ్య కేంద్ర భవనం ప్రారంభానికి మాత్రం నోచుకోవ డం లేదు. చిన్న చిన్న పనులు జరగలేదనే కారణం గానే భవనాన్ని ప్రారంభించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒడ్డెలింగాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని ప్రారంభించినట్లయితే ఒడ్డెలింగాపూర్ గ్రామం తో పాటు చింతలూరు, బోర్నపెల్లి,



ఒడ్డెలింగాపూర్ పీహెచ్‌సీ

వస్తాపూర్, కట్కాపూర్, దావన్‌పెల్లి, ధర్మాజీపేట చుట్టుపక్కల 10 తండాల గిరిజనులకు వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరగా ప్రారంభించి వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి

అనుపురం మురళి



గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరగా ప్రారంభించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. దీన్ని ప్రారంభించినట్లయితే ఏడు గ్రామాల ప్రజలతో పాటు పది తండాల గిరిజనులకు నిత్యం వైద్యసేవలు అందుబాటులో ఉండే అవకాశం ఉంది.

త్వరలోనే ప్రారంభిస్తాం...

శ్రీనివాస్ ఎస్‌పీహెచ్‌వో



ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం పూర్తయింది. కానీ వైద్యులు, వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఆలస్యం జరుగుతుంది. ప్రభుత్వం వైద్యులను, సామాగ్రిని మంజూరు చేయగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువస్తాం.

ఎంపీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం



కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రాయికల్: మండలంలోని వీరాపూర్ నుంచి ద్యావన్‌పల్లి వరకు ఎస్సారెస్పీ కెనాల్ పునరుద్ధరీకరణ పనులకు రూ. కోటి 50లక్షలను ఎంపీ కవిత మంజూరు చేశారు. శనివారం ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి ఆధ్వర్యంలో ఎంపీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ద్యావన్‌పల్లి, వస్తాపూర్, కట్కాపూర్, తాట్లవాయి మారుమూల గ్రామాల చివరి ఆయకట్టుకు తాగు, సాగునీరు అందివ్వడమే లక్ష్యంగా ఎంపీ కవిత నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్ల వెడల్పును కుదించవద్దంటూ వినతి

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు గల రోడ్డును వెంటనే వెడల్పు చేయాలని, వ్యాపారుల ఒత్తిడికిలోనై రోడ్ల వెడల్పును కుదించవద్దని కోరుతూ శనివారం బహుజన సమాజ్‌పార్టీ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు కూర్మాచలం ఉమామహేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో మహేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. మాస్టర్‌ప్లాన్‌ను వెంటనే అమలు చేసి రోడ్లను వెడల్పు చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భోనగిరి లక్ష్మణ్, మేడపట్ల రాజేష్, రాపర్తి వేణుగోపాల్, సురేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు విజయవంతంగా పూర్తి చేయాలి

●సర్పంచ్ మహిపాల్ రెడ్డి



టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మహిపాల్ రెడ్డి

జగిత్యాల రూరల్ : ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని మోరపల్లి సర్పంచ్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఆర్ టీకాలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు పిల్లల అభివృద్ధి పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు మూర్తి, మనోహర్‌చారి, ఉపాధ్యాయుడు సుదర్శన్, అంగన్‌వాడి టీచర్స్ జమున, రాణి, పద్మారాణి, శైలజ, జమున, నాయకులు గణేష్, శేఖర్, లింగారెడ్డి పాల్గొన్నారు.

ఫ్రెషర్స్‌డేలో విద్యార్థుల హంగామా

జగిత్యాల అర్బన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని శాంతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం హంగామా చేశారు. స్థానిక సుమంగళి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సినీ, జానపద, క్లాసికల్ పాటలపై చేసిన నృత్యాలు, ఆటలు, పాటలతో అదరగొట్టారు. అనంతరం తోటి విద్యార్థులతో ఎలా మెలగాలనే విషయాలపై వక్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు కె.గంగారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

22 నుంచి మండల స్థాయి ఎంపిక పోటీలు

గొల్లపల్లి : 22, 23, 24 తేదీలలో మూడు రోజుల పాటు వివిధ క్రీడాంశాల్లో మండల స్థాయి పాఠశాలల క్రీడకారుల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో జమునా దేవి శనివారం తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో విద్యార్థినివిద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు. చిల్వాకోడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 22, 23న కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, 24న మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్రీడాపోటీలను బాలబాలికలకు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేవారు జనన ధృవీకరణ పత్రంను తప్పనిసరిగా తీసుకురావాలని, మరిన్ని వివరాలకు గొల్లపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పీఈటీ శ్రీనివాస రావును సంప్రదించాలని సూచించారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



జగిత్యాలలో ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు



జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న సభ్యులు

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రంలో శనివారం 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జగిత్యాల పట్టణ ఫొటో, వీడియో వీక్సింగ్, యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, తూర్పాటి శంకర్, మ్యాన మనోహర్, గాజుల మహేష్, రంగు జలంధర్ పాల్గొన్నారు.

రాయికల్‌లో..

మండల ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుంచి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కత్తురోజు భాస్కర్, అల్లె ఆంజనేయులు, శ్రీనివాస్, రాములు, కుమార్, మహేష్, మురళి, రంజిత్, రాజేందర్, సతీష్, రవి, శేఖర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫోటో ప్రదర్శన

జగిత్యాల టౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీనిధి పాఠశాలలో ఫొటోగ్రఫిలో జాతీయస్థాయి అవార్డు పొందిన కడార్ల రామ్‌మోహన్ తీసిన ఫోటోలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో మునిపట్ల రాజేందర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లి ఆలయంలో పలువురి పూజలు

జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని లోకమాత పోచమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం జిల్లా రవాణాశాఖ కిషన్‌రావు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బీజేపీ జిల్లా నాయకులు, ఏఆర్‌డీఎస్పీ శ్రీనివాస్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్, ఆముద రాజు, ఆన్‌కార్ సుదాకర్, మల్లేశం, బాలె శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27, 28తేదిలలో మొదటి సారిగా హైదరాబాద్‌లో జరిగే జాతీయ సదస్సు పోస్టర్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ కాయితీ శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్, నాయకులు మల్లపెల్లి రాజేష్, ప్రవీణ్, రామ్‌లక్ష్మణ్, ఆంజనేయులు, వేల్పుల ప్రవీణ్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

సీపీఎస్ రద్దుకు టీపీయుఎస్ మద్ధతు

జగిత్యాల అర్బన్: కాంట్రిబ్యూటరీ పింఛను పథకం రద్దు ఉద్యమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మద్ధతు తెలుపుతున్నట్లు టీపస్ నాయకులు శనివా రం ఓ ప్రకటనలో ప్రకటించారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని టీపస్ నాయకులు నరేందర్‌రావు, రాజశేఖర్, దేవయ్య, ఆనందరావులు పేర్కొన్నారు.

హరితవనాల పెంపుపై దృష్టి సారించాలి

సారంగాపూర్: మండలంలోని నాగునూర్ గ్రామంలో గల అటవీ ప్రాంతంలో హరిత హారం కార్యక్రమంలో శనివారం ఏపీడీ లక్ష్మీ నారాయణ మొక్కలను నాటారు. ఈ సంద ర్భంగా హరితవనం ప్లాంటేషన్‌లో భాగంగా 2వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాటాడుతూ హరితవనాలపై దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ

సారంగాపూర్: రంగపేట, రేచపల్లి, లచ్చక్కపేట, పెంబట్ల గ్రామాల్లో శనివారం తహసీల్దార్ వసంత రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో, సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మండలంలో 13.8మిల్లిమీటర్ల వర్షపాతం

బీర్‌పూర్: మండలంలో శనివారం రోజంతా కురిసిన వర్షపాతం 13.8 మిల్లిమీటర్లుగా కురిసినట్లు అధికారులు తెలిపారు. కురిసిన వర్షం వల్ల గ్రామాలలోని చిన్నపాటి చెరువులకు నీటి వరదలు వ చ్చాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

గొల్లపల్లిలో..

మండలంలో శనివారం మోస్తరు నుంచి భారీ వర్షం కురవడంతో రోడ్లన్ని జలమయమై కాలనీలు బురదమయమయ్యాయి. ఆయా గ్రామాల్లోని డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. మండలంలో 17.0 మి. మి. వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ సుమచౌదరి, ఏఎస్‌వో బొల్లె గజేంద్ర ప్రసాద్ తెలిపారు.

అనాథాశ్రమానికి విద్యార్థుల విరాళం



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న పాఠశాల విద్యార్థులు

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గోదావరిఖనిలోని ఓ అనాథాశ్రమానికి శనివారం రూ.11,500 లను విరాళం అందించారు. పాఠశాలలో విద్యార్థులు డబ్బులను పోగు చేసి మంథని డివిజన్ హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో హరితహారం



వేంకటేశ్వర దేవాలయంలో మొక్కలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

కోరుట్ల: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం, బస్టాండు సమీపంలో గల ఆంజనేయస్వామి దేవాలయాల ఆవరణల్లో శనివారం హరితహారం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో దైవదర్శనం చేసుకున్న భక్తులకు 'వృక్ష ప్రసాదము'గా పేర్కొంటూ మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ గుండోజి మహేశ్వరి-శ్రీనివాస్, నాయకులు గాండ్లోజి రాజయ్య, రాములు, ఆలయాల అర్చకులు ఉద్దంటి శ్యామ్‌సుందర్, నరసింహాచారి, వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఎలుగూరి కిరణ్, ధర్మకర్తలు గోపాల్, ఆడెపు వెంకటేశ్వర్లు, సంద శ్రీపతి, జుంబర్తి రమేశ్, ఆంజనేయ స్వామి దేవాలయ జూనియర్ అసిస్టెంట్ పెడిపెల్లి నర్సయ్య, భక్తులు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌రావుపేటలో..



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో సంతోష్‌కుమార్

కోరుట్ల రూరల్: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామశివారులో హార్టికల్చర్ ప్లాంటేషన్ ఆధ్వర్యంలో సుమారు 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవుకు నిర్ణయం

కొడిమ్యాల: సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ ఒక్కటిన సామూహిక సెలవుకు నిర్ణయం తీసుకొని శనివారం కొడిమ్యాల ఎంపీడీవో రమేష్‌కు వినతి పత్రం అందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో గాదె వెంకటేష్, మహే ష్, సతీష్, అరుణ్‌కుమార్, అశోక్, సంతోష్‌కుమార్, రాంప్రసాద్, తదితరులు ఉన్నారు.

భారీ వర్షం..

● కోరుట్లలో లోతట్టు ప్రాంతాలు జలమయం ● రైతుల్లో హర్షం..

కోరుట్ల: కోరుట్ల పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సుమారు నాలుగు గంటల పాటు వర్షం పడింది. దీంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన బిలాల్‌పుర, ఆనంద్‌గిరి నగర్, ముత్యాలవాడ, రాంనగర్, ప్రకాశం రోడ్డు, అయిలాపూర్ రోడ్డు, కల్లూరు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం కారణంగా కొంతమేర విద్యుత్ సరాఫరాలో అంతరాయం చోటు చేసుకుంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా మురికి కాలువలు పొంగిపొర్లాయి.

కోరుట్ల మండలంలో...

కోరుట్ల రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లో కురిసిన వర్షంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పైడిమడుగు, చిన్న మెట్‌పల్లి, కల్లూరు శివారులు ప్రాంతాల్లో గల చెరువులు నీటితో కళకళలాడాయి. సుమారు మూడు గంటల పాటు కురిసిన వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ బావులు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి.



కోరుట్లలో కురుస్తున్న వర్షం

కథలాపూర్‌లో..

కథలాపూర్: కథలాపూర్‌లో శనివారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం దాకా ఎడతెరిపి లేకుండా కురవడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మొక్కజొన్న, వరిపంటలు ఎండి పోయే ప్రమాదం ఉండగా ప్రస్తుతం ఊరట లభించింది.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, ఫొటోగ్రాఫర్లు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు

కోరుట్ల: కోరుట్ల పట్టణంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోరుట్ల కెమెరా క్లబ్ (ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫొటోగ్రాఫర్లను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫొటోగ్రఫీ రంగంలో విశేష సేవలను అందించిన ఫొటోగ్రాఫర్ల సేవలను కొనియాడారు. ఐబీ గెస్ట్ హౌస్‌లో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసీల్దార్ సత్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు మల్లికార్జున్, కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు మురళీ, చలిగంటి వినోద్ కుమార్, శంకర్, రవి, ఆడెపు శ్యామ్, శికారి దత్తు, అల్లె ఆనంద్, ఎక్కల్‌దేవి శ్రీనివాస్, శంకర్, అజయ్, రతన్, శివ, అసద్, గుర్రాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లా టీకాల పంపిణీ

కోరుట్ల: పట్టణంలోని టీచర్స్ క్లబ్ రోడ్డులో గల లిటిల్ జీనియస్ పాఠశాలలో విద్యార్థులకు కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. పాఠశాలలో 1,005 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఉషాకిరణ్, కోశాధికారి భూంరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, వైద్యులు సురేందర్, అశోక్ బాబు, మసూద్, ఆరోగ్య పర్యవేక్షకులు జక్కని ధనుంజయ్, వార్డు కౌన్సిలర్ యాటం కరుణాకర్, నాయకులు గుణాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రఘునందన్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వినోద, మమత, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

'డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మరో స్థలం ఎంపిక చేయాలి'

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి నిర్ణయించిన స్థలానికి ప్రత్యామ్నాయంగా మరో స్థలం ఎంపిక చేయాలని తహసీల్దార్‌కు సిఫార్సు చేశామని పీఆర్ ఏఈఈ శిరీష తెలిపారు. ప్రస్తుతం నిర్దేశించిన స్థలం నల్లరేగడి కావడంతో ఉన్నతాధికారులు అభ్యంతరం తెలిపారని పేర్కొన్నారు. ఈ మేరకు ఈఈ మనోహర్‌రెడ్డి స్థల పరిశీలన జరిపి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

మురుగు ఇలా.. భరించేది ఎలా..?

చెత్త చెదారంతో నిలిచి పోయిన మురికినీరు



కోరుట్ల: పట్టణంలోని ముత్యాలవాడలో జాతీయ రహదారి పక్కన మురికి కాలువలో నీరు నిలిచి పోవడంతో స్థానికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజులుగా మురికి నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుండడంతో కాలనీ వాసులతో పాటు రోడ్డున వచ్చిపోయే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నాలుగు గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ పూర్తి

కథలాపూర్: ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణకు ప్రత్యేక చర్యలకు ఉపక్రమించిన నేపథ్యంలో నాలుగు గ్రామాల్లో శుద్ధీకరణ పూర్తి చేశామని తహసీల్దార్ మధు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా పహాణిల శుద్ధీకరణ జరుగుతోందన్నారు. ఈ నెల 26 నుంచి గ్రామసభలు నిర్వహించి అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు.

ఏఈవో కార్యాలయాలకు మంజూరు

కథలాపూర్: మండలంలోని అయిదు గ్రామాల్లో ఏఈవో కార్యాలయాలు మంజూరైనట్లు తహసీల్దార్ మధు తెలిపారు. అంబారిపేట, బొమ్మెన, భూషణరావుపేట, కథలాపూర్, గంభీర్‌పూర్ గ్రామాల్లో స్థలాల ఎంపిక కోసం సర్వే చేస్తున్నామని తెలిపారు.

బ్యాంకు ఖాతా ఒప్పంద పత్రాల స్వీకరణ



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం పలువురు నుంచి బ్యాంకు ఖాతా ఒప్పంద పత్రాలను అధికారులు స్వీకరించారు. ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ పలువురు పింఛన్ దారుల నుంచి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

అంబారిపేట హెచ్‌ఎంకు సన్మానం

కథలాపూర్: జాతీయ స్వచ్ఛ పాఠశాల పురస్కారానికి అంబారిపేట పాఠశాల ఎంపిక కాగా శనివారం పూర్వ విద్యార్థి ఎక్బాల్ శనివారం హెచ్‌ఎం రాజేంద్ర ప్రసాద్‌ను సన్మానించారు. ప్రజాప్రతినిధులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్ల ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని హెచ్‌ఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలె సుధాకర్, ఎంపీటీసీ సభ్యుడు ప్రకాశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఎక్బాల్


వరద నీటితో ప్రవహిస్తున్న కాలువ

సారంగాపూర్‌లో కురిసిన భారీ వర్షం

సారంగాపూర్ : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో మండలంలో 13.8మిల్లీమీటర్ల వర్షం కురిసింది. చెరువులు, కుంటలలోకి నీరు వచ్చి చేరింది. దీంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి చిన్న చిన్న కాలువలు వరదనీటితో పొంగిపొర్లాయి. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరువు

క్రీడలకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు

రాయికల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే గ్రామీణ విద్యార్థులు క్రీడా మైదానాలు, వసతులు లేక క్రీడలకు దూరమవుతున్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాల భవనాలు ఇరుకైన స్థలంలో నిర్మించడంతో ఆట స్థలాలు కనుమరుగయ్యాయి. కొన్ని పాఠశాలల్లో మైదానాలు ఉన్నా క్రీడా సామాగ్రి లేక గ్రామీణ విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నా క్రీడలకు వసతులు కల్పించడంలో విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో 12ఉన్నత పాఠశాలలు, 5ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 36ప్రాథమిక పాఠశాలలు ఉండగా ఆలూరు, రామాజీపేట, మూటపెల్లి, అయోధ్య పాఠశాలల్లో మైదానాలు లేవు. ఐదు ప్రాథమిక పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. మిగతా పాఠశాలల్లో కొద్దిపాటి ఆటస్థలాలు ఉన్నా క్రీడల ఊసేలేదు. ప్రభుత్వం రాజీవ్ విద్యామిషన్ ద్వారా పక్కా భవనాలకు కోట్లు వెచ్చించడంతో భవనాలపై దృష్టి పెట్టిన అధికారులు మైదానాలను మాత్రం విస్మరిస్తున్నారు.


మైదానం లేని మూటపెల్లి పాఠశాల


ఇరుకుగా ఉన్న అయోధ్య పాఠశాల

మండలంలో 53 పాఠశాలలకు 5వ్యాయామ ఉపాధ్యాయులు మరో నాలుగురు కాంట్రాక్ట్ వ్యాయామ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. మూటపెల్లి, ఒడ్డెలింగాపూర్, అయోధ్య పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక క్రీడల ఊసే లేకుండా పోయింది. ఉన్నత పాఠశాలల్లో ఇక కనీస క్రీడా సామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. క్రీడల్లో పలు గ్రామాల పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. కొన్ని గ్రామాలలో క్రీడలపై విద్యార్థులకు ఆసక్తి ఉన్నా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో అయితే వ్యాయామ ఉపాధ్యాయులే క్రీడా సామాగ్రి సమకూరుస్తుండటం కొసమెరుపు. ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలపైనా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

క్రీడా సామాగ్రి అందజేయాలి.
గుమ్మల శివ, పదవతరగతి విద్యార్థి, మూటపెల్లి



మా పాఠశాలలో క్రీడా మైదానం లేక ఆటలకు దూరమవుతున్నాము. ఆటలపై ఆసక్తి ఉన్నా సామగ్రి లేక పోవడంతో చాలా మంది విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపలేక పోతున్నాము. ప్రభుత్వం క్రీడామైదానాల ఏర్పాటుతో పాటు సామగ్రి అందించాలి.

ఆసక్తి ఉన్నా వసతులు లేవు..
అభిషేక్, 7వతరగతి విద్యార్థి, అయోధ్య



మాకు ఆటలంటే ఇష్టం ఉన్నా పాఠశాలలో మైదానం క్రీడా ఉపాధ్యాయులు లేక పోవడంతో ఆటలు ఆడలేక పోతున్నాం. ఉన్న స్థలంలో ఆటలు ఆడలేక పోతున్నాం. ప్రభుత్వం ప్రతీ పాఠశాలలో క్రీడా మైదానాలతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి.

ఉన్నతాధికారులకు నివేదికలు పంపాము..
శ్యాంసుందరాచారి,మండల విద్యాధికారి



మండలంలోని పాఠశాలల్లో క్రీడా సామగ్రి కోసం ఉన్నతాధికారులకు నివేదికలు పంపాము. కొన్ని పాఠశాలల్లో క్రీడామైదానాలు లేక పోవడం, మైదానం ఉన్నా వ్యాయామ ఉపాధ్యాయులు లేక పోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. ప్రభుత్వం వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి.

రికార్డులు పరిశీలించిన అధికారులు


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

బీర్‌పూర్: మండలంలోని రేకులపల్లి, మంగేళ, తుంగూర్, నర్సింహులపల్లి, తాళ్ళధర్మారం గ్రామాల్లో శనివారం గ్రామ రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతుల ఇంటింటికి తిరిగి రికార్డులను పరిశీలించి లోటుపాటులను సరిచేశారు. అనంతరం రైతుల నుంచి సంతకాలు తీసుకుని రికార్డులు పూర్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్, ఆర్‌ఐ ముక్తార్‌లీ, వీఆర్‌వోలు సంజీవ్, నచ్చయ్య, భూమయ్య, నర్సయ్య, వీఆర్‌ఏలు రాజేష్, భూపతి, మల్లేశం, రైతులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ గ్రామ సభలు

వెల్గటూర్: మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ముత్తునూర్‌లో 88 పనులకు సంబంధించి 24 లక్షలు, కొండాపూర్‌లో 143 పనులకు సంబంధించి 18.31 లక్షలు, గుల్లకోటలో 59 పనులకు సంబంధించి 16.89 లక్షలు, పాతగూడూర్‌లో 13.60 లక్షలు, సూరారంలో 90 పనులకు సంబంధించి 9.10 లక్షల రూపాయల విలువ గల పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో సుజన్, సర్పంచ్‌లు సంగ జయ, సుగుణబాయి, సింహాచలం జగన్, చంద్రారెడ్డి, రాంరెడ్డి, డీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పెగడపెల్లి : మండలంలోని వెంగళాయిపేటలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

మల్యాల : నూకపల్లి మోడల్ స్కూల్‌లోని తొమ్మిది, పది, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సరితాదేవి తెలిపారు. తొమ్మిదో తరగతిలో 18, పదో తరగతిలో 18సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 5, సీఈసీలో 2, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 13, బైపీసీలో 29, సీఈసీలో ఒక సీటు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 21లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

సినిమా గైడ్

జగిత్యాల

బాలాజీ - ఫిదా
దుర్గరాజ కళా మందిర్ - దండుపాళ్యం-2
నటరాజ్ - జన జానకి నాయక
శ్రీ శ్రీనివాస - లై
శ్రీరామ- నేనే రాజు..నేనే మంత్రి

రాయికల్

రాజశ్రీ - పటేల్ సర్..
మహేశ్వరి - శమంతకమణి

ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు విద్యార్థుల పోటీ

జగిత్యాల అర్బన్ : విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో ఎన్నికలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జవహర్ విద్యామందిర్‌లో శనివారం స్కూల్ అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక్కో పదవికి నలుగురు విద్యార్థులు పోటీ పడ్డారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్‌మోహన్‌రావు, హైస్కూల్ ఇంచార్జి టి.గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాంరెడ్డి, శ్రీనివాస్, శ్రీహరి, ప్రవీణ్, రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఓటు వేసినట్లు గుర్తును చూపిస్తున్న విద్యార్థులు

న్యాయవాదిని పరామర్శించిన రిటైర్డ్ హైకోర్టు జడ్జి


న్యాయవాదిని పరామర్శిస్తున్న రిటైర్డ్ జడ్జి

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రానికి చెంది న న్యాయవాది గోవిం దుల రాజన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శనివా రం ఆతన్ని రిటైర్డ్ హైకో ర్టు జడ్జి గుండ చంద్రయ్య పరామ ర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. జడ్జి వెంట చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మణ్, ఆంజనేయులు, మల్లిఖార్జున్ ఉన్నారు.

కొనసాగుతున్న పోచమ్మ తల్లి వార్షికోత్సవం

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రంలోని పురాణిపేటలో ఉన్న శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం 55వ వార్షికోత్సవాలు శనివారం రెండో రోజు కొనసాగాయి. శ్రీ శ్రీనివాసాంజనేయ భవానీ శంకర దేవాలయం, విశ్వకర్మ గాయత్రీ భజన మండలి, విశ్వేశ్వర ఆలయ మాతృ మండలి భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజేందర్, మనోహర్, రాజగోపాల చారి, హరికృష్ణ, విద్యాసాగర్ పాల్గొన్నారు.

నేడు సినీ నటి కవిత రాక

లోకమాత పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో కుంకుమార్చన పూజలకు ఆదివారం ప్రముఖ సినీ నటి కవితతో పాటు ప్రముఖ దర్శకుడు రమేష్ రాజాలు రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

జగిత్యాల టౌన్: కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువు నుంచి జగిత్యాల వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మల్యాల, కొడిమ్యాల మండలాలకు సాగు, తాగునీటిని అందించే పోతారం చెరువుపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో నిరసన కార్యక్రమంతో పాటు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్రకు అఖిలపక్షం నాయకులు హాజరు కావాలని కోరారు.

ప్రధానికి రూ.1 మనీఆర్డర్ చేసి తపాలా ఉద్యోగుల నిరసన


జగిత్యాలలో పత్రాలను చూపుతున్న ఉద్యోగులు


మేడిపల్లిలో నిరసన తెలుపుతున్న తపాల ఉదోగులు

జగిత్యాల అర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. శనివారం ఉద్యోగులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రూ.1 మనీ ఆర్డర్ చేసి తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కాంతారావు, శేఖర్ గౌడ్, బోగ శరన్నా పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన.

మేడిపల్లి: తమ డిమాండ్ల సాధనకై తపాల ఉద్యోగులు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. ఉద్యోగులు మేడిపల్లి పోస్ట్ ఆఫీస్ ఎదురుగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఉద్యోగులు పోచయ్య, ముబీన్, రాజ్‌మహ్మద్, ప్రసాద్, లింగం, జమున, లావణ్య పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా సుధీర్‌కుమార్

జగిత్యాల టౌన్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జగిత్యాలకు చెందిన మోత్కూరి సుధీర్ కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ బీసీలు ఎదుర్కోంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన గాజుల నాగరాజు, ఎన్నం ప్రకాశ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



అభివృద్ధిపై దృష్టి సారించండి

- ఎమ్మెల్యేలు చొరవతో పనులు పూర్తి చేయించాలి
- జిల్లా నేతల సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్



మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో సమావేశమైన జిల్లా ప్రజాప్రతినిధులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఏడాది తిరిగేసరికి జిల్లావ్యాప్తంగా ప్రతిచోట అభివృద్ధి కనిపించాలి.. ఎక్కడికక్కడ ప్రజలు తమ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని భావించాలి.. అందుకు ఎమ్మెల్యేలందరు చొరవచూపించి తమ తమ నియోజకవర్గంలో మంజూరైన ప్రతి పనిని పూర్తి చేయించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. ప్రత్యేకంగా అభివృద్ధి పనులపై దృష్టి సారించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మూడేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సాధించిందేమిటనే ప్రశ్నలు వేస్తూ విపక్షాలు విమర్శించడం, పలు ప్రాంతాల్లో వివిధ అంశాలపై ఆందోళనలకు పిలుపునివ్వడం నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అభివృద్ధిని వేగవంతం చేసి విపక్షాల విమర్శలకు పనుల ప్రగతే జవాబిచ్చేలా చూడాలని అధికారపక్షం భావిస్తున్నది. అందుకోసం పార్టీ నేతలందరిని సమాయత్తం చేసేందుకు మంత్రి ఈటెల ఇంట్లో కరీంనగర్ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావుతోపాటు జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీలు కవిత, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, భాను ప్రసాదరావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు గంగుల కమలాకర్, సోమారపు సత్యనారాయణ, దాస రి మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బొడిగె శోభ, రసమయి బాలకిషన్, వొడితెల సతీశ్‌కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ సంజయ్ ఈ సమావేశానికి హాజరుకాగా ఎంపీ వినోద్ కుమార్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులన్నింటిని సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ఇప్పటి వరకు జారీ అయిన జీవోలన్నీ ముందుంచుకొని వాటి పనుల ప్రగతి ఎలా ఉందో సమీక్షించుకోవాలని, ఒకవేళ పూర్తికాకపోతే ఎందుకు పూర్తికాలేదో ఏ సమస్యలు అందుకు కారణమవుతున్నాయో తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఈటెల, కేటీఆర్ సూచించారు. ప్రధానంగా అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూంల ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి, ఎన్ని టెండర్లు పూర్తి చేశారు. ఎన్ని పనులు ప్రారంభమయ్యాయని తెలుసుకొని మంజూరైన ఇళ్లన్నిటికి టెండర్లు పిలిపించి కాంట్రాక్టర్లతో సమన్వయపర్చుకొని పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువల్ల ప్రతి నియోజకవర్గంలోనూ ఇళ్లు నిర్మించి చూపించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు, మహిళా సంఘాల భవనాలు, కుల సంఘాల భవనాలు నిర్మించేందుకు కనీసం నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మంత్రి ఈటెలను కోరారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 30 నుంచి 50 కిలోమీటర్ల వరకు పంచాయతీ రోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి మంత్రి ఈటెల సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామన్నారు. ఇక నుంచి ప్రతి నెల జిల్లా ప్రజాప్రతినిధులందరు ఇలాగే సమావేశమై సాధించిన ప్రగతిని సమీక్షించుకోవాలని నిర్ణయించారు. అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి నిరంతరం ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

● కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి హరీశ్‌రావు ఇంట్లో సమావేశం...

గోదావరి నదిపై నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై శనివారం సాయంత్రం నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇంట్లో కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ అడ్డుతగులుతున్నందున ప్రజాప్రతినిధులందరు వారికి ధీటుగా జవాబిస్తూ ప్రజలకు ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ నెల 22 నుంచి 26 వరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పబ్లిక్ హియరింగ్ ఉన్నందున అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు ఈ పబ్లిక్ హియరింగ్‌కు హాజరై ప్రాజెక్టు నిర్మాణంపై తమ తమ అభిప్రాయాలను చెప్పడమే కాకుండా ప్రజలు ఈ ప్రాజెకును సమర్థిస్తూ ఆ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించేలా చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ నెల 22న కరీంనగర్ రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో, ఈ నెల 24న మెట్‌పల్లిలోని నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో పబ్లిక్ హియరింగ్ ఉన్నందున ప్రజాప్రతినిధులందరు వాటికి హాజరై సానుకూల స్పందన వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ సమావేశానికి ఎంపీ వినోద్ కుమార్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మినహా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులందరు హాజరయ్యారు.

బీజేపీతోనే కరీంనగర్, తెలంగాణ అభివృద్ధి

బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంతోపాటు ఉత్తర తెలంగాణకు గుండెకాయగా ఉన్న కరీంనగర్‌ను అభివృద్ధి చేయడం కేవలం బీజేపీ వల్ల మాత్రమే అవుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధిపర్చడంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పి సుగుణాకర్‌రావు అన్నారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా టీఆర్ఎస్ నేతలు జిల్లాలో ఎలాంటి అభివృద్ధిని చేయకపోగా సొమ్మొకరిది సోకొకరిది అన్నట్లుగా కేంద్రం నిధులతో జరిగిన అభివృద్ధిని తామే చేశామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. జిల్లానుంచి లెదర్‌పార్కు తరలిపోయిందని, ఐటీ పార్కుకు పదెకరాల స్థలం కేటాయించినా ఇప్పటి వరకు దానిని నెలకొల్పలేదని, వ్యవసాయాధారిత పరిశ్రమలకు అవకాశాలు ఉన్నా పట్టించుకోలేదని సుగుణాకర్‌రావు ధ్వజమెత్తారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ ఉద్యమాలు చేసేందుకైనా సిద్ధమని అన్నారు.

కరీంనగర్‌పై కేసీఆర్, కేటీఆర్‌ల చిన్నచూపు

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని, అన్నం పెట్టిన ఇక్కడి ప్రజలే మీకు సున్నం పెడతారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. తాము ఢిల్లీకి వెళ్లి పత్తి రైతులకు ధర కల్పించడం కోసం కొనుగోలు కేంద్రాలను పెంచాలని కోరామని ఇందుకు కేంద్ర జౌళిశాఖ మంత్రి స్మృతి ఇరానీ సానుకూలంగా స్పందించారని అన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు 90 ఉండగా వీటిని 150కి పెంచాలని తాము కోరామని ఆ మేరకు జిల్లాలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి-కరీంనగర్-నిజామాబాద్ రైలు మార్గాన్ని పూర్తి చేసి విద్యుద్దీకరణకు 84 కోట్లు కేటాయించిందని, కరీంనగర్‌ను హైదరాబాద్‌తో అనుసంధానం చేసేందుకు మోదీ ప్రభుత్వం మనోహరాబాద్ రైలు మార్గానికి అధిక నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ రైలు మార్గాన్ని తామే సాధించామని గొప్పలు చెప్పుకునే ఎంపీ వినోద్ కుమార్, టీఆర్ఎస్ నేతలు కేవలం 29 కిలోమీటర్లు మాత్రమే భూసేకరణ చేసి ఇచ్చారని ఈ కారణంగానే ఆ మేరకే టెండర్లు పిలిచారని అన్నారు. ప్రభుత్వం ఈ రైలు మార్గం కోసం ఇస్తానన్న భూమిని కొనుగోలు చేయడంలో జాప్యం, అలసత్వం ఉన్నాయని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు కన్నబోయిన ఓ దెలు, లింగంపల్లి శంకర్, బోళ్ల వే ణుగోపాల్, కిశోర్, సుజాతరెడ్డి, సిబ్బిడి అనిత, మిర్యాల్‌కార్ నరేందర్, త దితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రా ష్ట్ర కార్యవర్గంలో కొత్తగా సభ్యులుగా నియమితులైన కన్నబోయిన ఓదెలు, లింగపల్లి శంకర్‌ను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాల్వ నర్సయ్య, చిరు వ్యాపారుల సంఘం నాయకుడు ఠాకూర్ తిరుమల్ సింగ్ సన్మానించారు.



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఓదెలును అభినందిస్తున్న సుగుణాకర్‌రావు, నాయకులు

రుబెల్లా టీకా వికటించి విద్యార్థినికి అస్వస్థత



అస్వస్థతకు గురైన విద్యార్థిని

ఓదెల: రుబెల్లా టీకా వికటించి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఒకటో క్లాస్ చదువుతున్న ఆకినపల్లి రక్షిత అనే విద్యార్థిని శనివారం తీవ్ర అస్వస్థతకు గురైంది. ప్రభుత్వ వైద్యసిబ్బంది కొంతమందికి తట్టు నివారణ కోసం వివిధ పాఠశాలల్లోరు బెల్లా టీకాలు వేశారు ఈ సమయంలో ఇక్కడి ప్రైవేటు పాఠశాలకు చెందిన రక్షితకు కూడా టీకా వ్యాక్సిన్ వేయడంతో ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికి నోటి నుంచి నురుగులు వచ్చాయి. కుటుంబ సభ్యులు ఆందోళన చెంది 108 ద్వారా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు.

కోతిని మింగిన కొండచిలువ

స్థానికుల చేతిలో హతం

జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలో శనివారం కోతిని కొండచిలువ మింగింది. గమనించిన స్థానికులు కొండచిలువను పట్టుకుని చంపివేశారు. గ్రామంలోని రైతులు తమ మొక్కజొన్న తోటలలోకి పనుల నిమిత్తం వెళ్లారు. అక్కడ కోతిని మింగుతూ కొండచిలువ కనిపించిందని స్థానికులు పేర్కొన్నారు.

బంగారు గొలుసు అపహరణ



బాధితురాలు మల్లమ్మ

జమ్మికుంట: గుర్తు తెలియని దుండగులు ఇద్దరు తమ మాయ మాటలతో ఓ వృద్ధురాలి మెడలో నుంచి నాలుగు తులాల బంగారు గొలుసును శనివారం అపహరించారు. ఈ సంఘటన పట్టణ పరిధిలోని ఎంప్లాయీస్ కాలనీలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎంప్లాయీస్ కాలనీకి చెందిన వట్టపల్లి మల్లమ్మ అనే వృద్ధురాలు తెల్లవారు జామున ఇంటి ముం దు ఊడుస్తోంది. వృద్ధురాలిని గమనించిన దుండగులు ద్విచక్రవాహనంపై అక్కడే తిరిగారు. తర్వాత కొద్ది సేపటికి మల్లమ్మ వద్దకు వచ్చి అమ్మ కాలుకు దెబ్బత గిలింది కొన్ని మంచినీళ్లు కావాలంటూ మాటలు కలిపాడు. ఇది నమ్మిన మల్లమ్మ నీళ్లు తెచ్చిచ్చిన వెంటనే సదరు దుండగుడు ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసు లాక్కున్నాడు. అప్పటికే ద్విచక్రవాహనంపై సిద్ధంగా ఉన్న మరో దుండగుడు సహాయంతో అక్కడి నుంచి జారుకున్నారు. స్థానికులు గమనించి వెం బడించినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్లు ఇవ్వకుండా సింగరేణి వేధింపులు

మాజీ కార్మికుడి ఆత్మహత్య



నర్సయ్య (ఫైల్ ఫొటో)

గోదావరిఖని: తమకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లాడనే కారణంతో సింగరేణి యాజమాన్యం రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా మాజీ కార్మికుడిని వేధింపులకు గురి చేసింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధలతో గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ కార్మికుడు వేముల నర్సయ్య(63)శనివారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు...

నర్సయ్య సింగరేణి పవర్ హౌస్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేసేవాడు. 2008లో పదవీ విరమణ చేయాలంటూ యాజమాన్యం నోటీసులు ఇచ్చింది. తనకు వయసు తక్కువగా ఉన్నా రికార్డుల్లో వయసు ఎక్కువగా పడిందంటూ నర్సయ్య కోర్టును ఆశ్రయించాడు. విచారణ జరిపిన కోర్టు నర్సయ్యకు 7ఏళ్ల సర్వీస్ పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఉద్యోగంలో కొనసాగిన నర్సయ్య 2015 ఏప్రిల్‌లో పదవీవిరమణ చేశాడు. అతడికి సంస్థ నుంచి రావాల్సిన బెనిఫిట్లు ఇచ్చేందుకు యాజమాన్యం నిరాకరించింది. కోర్టుకు వెళ్లావు కనుక బెనిఫిట్ల కోసం కోర్టుకే వెళ్లు అంటూ ఇబ్బంది పెట్టినట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. పెద్ద కూతురుకు పెళ్లై ఒక పాప కూడా ఉంది. కుటుంబ కలహాలతో ఆమె పుట్టింట్లోనే ఉంటోంది.

సింగరేణిలో పదవీవిరమణ చేసిన తరువాత కూడా డబ్బులు రాకపోవడం, కూతురు పుట్టింట్లోనే ఉంటుండడంతో మనస్థాపానికి గురైన నర్సయ్య శనివారం ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ దేవయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డీఈవోను అడ్డుకున్న విద్యార్థులు, గ్రామస్థులు

● బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉద్రిక్తం



డీఈవోను నిలదీస్తున్న బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, విద్యార్థులు

పెద్దపల్లి రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలను తెరిపించాలంటూ శనివారం సుమారు మూడు గంటల పాటు పాఠశాలలో ఉద్రిక్త వాతవరణం నెలకొంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని స్కూల్ మూసి వేసి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద ఇతర ప్రాంతాలకు, విద్యార్థులను వేరే పాఠశాలలకు తరలించిన విషయం తెలిసిందే. గ్రామానికి ఏ అధికారి వచ్చినా.. ఏప్రజాప్రతినిధి వచ్చినా మాబడి గురించి తేల్చి మిగితా కార్యక్రమాలని ఆందోళనలు కొనసాగాయి. ప్రతి రోజు నిరసనలతో పంచాయతీ హైకోర్టు వరకు చేరుకుంది. అయితే ఇదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు చేపట్టారు. గ్రామస్థులు మాత్రం బడి గురించి ఇక్కడ జడ్జిలు తమకు న్యాయం చేసేందుకు వచ్చారనుకుని ఊరంతా అక్కడికి చేరుకుంది. అప్పటి వరకు తమ సమస్య గురించి చర్చకు రాలేదు.ఇంతలో జడ్జి పట్టాభి రామారావు స్వయంగా మేం బడి సమస్య పరిష్కారానికి రాలేదని న్యాయవిజ్ఞన సదస్సుకే వచ్చామని తెలియజేశారు. ఎందుకు మూసి వేశారో వివరాలు తెలుసుకొని పరిశీలిస్తామని తెలిపారు. ఇంతలో గ్రామస్థులు మాబడి గురించి న్యాయం జరిగిన తరువాతే మిగితా కార్యక్రమాలు నిర్వహించాలని జడ్జిని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలు, విద్యార్థులు గ్రామస్థులు స్కూల్ మూసి వేసిన విషయం జడ్జికి వివరించారు. డీఈవో వెంకటేశ్వర్‌రావును బడి మూసి వేయడానికి గల కారణాలను జడ్జిలు పట్టాభి రామరావు, రాజేందర్‌లు అడిగి తెలుసుకున్నారు. అయినా గ్రామస్థులు, విద్యార్థులు జడ్జి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య నేను తేల్చేది కాదని ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటారని జడ్జిలు పేర్కొన్నారు. అవసరమయితే విద్యా కమిటీ చైర్మన్, సర్పంచ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి జడ్జిలు వెళ్ళిపోయిన అనంతరం డీఈవో కారుకు అడ్డుకుని ధర్నా చేపట్టారు. పాఠశాల హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్‌కు తెలియజేయకుండా ఎవరి వత్తిడి వల్ల స్కూల్ మూసివేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. మా పిల్లల భవిష్యత్ నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రిపుల్ ఐటీలో ఏడు సీట్లు సాధించి న మా పాఠశాలను ఏలా మూశారని ప్రశ్నించారు. వారం రోజుల్లో పాఠశాల తెరువకపోతే మా పిల్లల ను మీ ఇంటికి తీసుకు వస్తామని హెచ్చరిం చారు. లేదంటే అందరం ఇక్కడే పురుగుల మందు తాగి చస్తామన్నారు.

ఎక్కడికి వెళ్ళిన ఇంగ్లీష్ అవసరమవుతున్నదని ఇక్కడ ఇంగ్లీష్ మీడియం నెలకొల్పేందుకు ప్రభుత్వానికి డీడీలు తీసి అప్పగించినట్లు వివరించారు.బడి తెరిచి ఇంగ్లీష్ మీడియం విద్యనందించే ఏర్పాటు చేస్తే గ్రామం నుంచి ఒక్క విద్యార్థి కూడా బ యటకు వెళ్ళి చదువనీయమని సవాల్ చేశారు. సోమవారం డిప్యూటేషన్‌మీద ఒక్క హెచ్ఎం, ఇద్దరు టీచర్లతో పాఠశాలను తెరిపిస్తా నని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో సర్పంచ్ మేకల రాజయ్య, ఎంపీటీసీ కుమారస్వామి, విద్యాకమిటీ చైర్మన్ రమేష్, తోట కాంతయ్య, మల్లేశం, తిరుపతి, మేకల భాస్కర్, వెంకన్న, పిడుగు శ్రీనివాస్, ఎల్లయ్య, బాల సాని లెనిన్, కాంపెల్లి చంద్రశేఖర్, వేల్పుల మురళి, రాజయ్యతో పాటు విద్యార్థులు, గ్రామస్థులున్నారు.

నెల రోజుల్లో వెల్‌నెస్ సెంటర్‌లో వైద్యసేవలు

● ఈహెచ్‌ఎస్, జేహెచ్‌ఎస్ సీఈవో డాక్టర్ పద్మ



ఆసుపత్రిలో పరిశీలిస్తున్న ఈజీహెచ్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పద్మ

సుభాష్‌నగర్: నెలరోజుల్లో వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ఎంప్లాయీస్ హెల్త్ స్కీం, జర్నలిస్టు హెల్త్ స్కీం సీఈవో డాక్టర్ పద్మ తెలిపారు. శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. అందులోని పాత ఎన్ఐసీయూ వార్డులో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లో నాలుగు, సిద్దిపేటలో ఒక వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్య సేవలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే వివిధ జిల్లాలను పర్యటించి వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుకు తగిన భవనాలను పరిశీలిస్తున్నామన్నారు. వెల్‌నెస్ సెంటర్‌లో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తాల్మాజి, పిజియోథెరపి వైద్యులుంటారని తెలిపారు. ఇందులో ఎక్స్‌రే, ఇసీజీ, అల్ట్రాసౌండ్, ల్యాబ్ వంటి పరీక్షలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. సిటి స్కాన్, ఎంఆర్ఐ ఉన్న ఆసుపత్రితో ఒప్పందం కుదుర్చుకుంటామని తెలిపారు. వైద్యంకోసం హైదరాబాద్ లాంటి నగరాలకు రాకుండా ఆ స్థాయి వైద్యసేవలు అందించే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో కూడా ఒప్పందం చేసుకొని ఇన్‌పెషంట్లకు వైద్య సేవలందిస్తామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకంలో 24 ఆసుపత్రులు పని చేస్తున్నాయని ఆయా ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు, వైద్య సేవలు అందుబాటులో ఉండి వాటితో ఒప్పందం చేసుకునే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. ఎవరికైనా శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ రెఫర్ చేస్తే వారికి అక్కడే వైద్యం అందిస్తామని తెలిపారు. ఆమె వెంట ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నాగిశేఖర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

26 నుంచి రాష్ట్రస్థాయి

చదరంగ పోటీలు

పెద్దపల్లి కల్చరల్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి చెస్ పోటీలను నిర్వహించనున్నట్లు కరీంనగర్, పెద్దపల్లి చదరంగ జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మోసం అంజయ్య, గడ్డాల శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26, 27 తేదీలలో నిర్వహించే పోటీలకు స్థానిక జిల్లా అభ్యర్థులు రూ.250 ఎంట్రీ ఫీజు, ఇతర జిల్లాల వారికి రూ.300 చెల్లించాలన్నారు. అలాగే ఇతర జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి సౌకర్యంతోపాటు భోజన సౌకర్యం ఉంటుందన్నారు. ఓపెన్ కాంపిటిషన్‌లో 20 నగదు బహుమతులు ఉంటాయని, మొదటి బహుమతి 5 వేల నుంచి 20వ బహుమతి రూ.400ల వరకు ఉంటుందన్నారు. ఈ నెల 26 లోపల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులు చెస్‌బోర్డు వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8919841557, 9515342207 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట

● డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

కమాన్‌పూర్ : సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసి అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రంలోని ఆది వరహాస్వామి ఆలయం కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగున్నరకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష బంగారు తెలంగాణ కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని సశ్యశామలంగా చేయాలనే సంకల్పంతో కోటి ఎకరాలకు నీరందించే దిశగా కేసీఆర్ వృధాగా పోతున్న గోదావరి వరద నీటితో మేడిగడ్డ, అన్నవరం, సుందిల్ల బ్యారేజీ లను ఏర్పాటు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కార్యక్రమాలు దేశం లోనే గొప్ప కార్యచరణగా పేరుపొందాయని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచుల ఆత్మగౌరం కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందించే ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరా లేక పంటపొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే నేడు టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తుందని అన్నారు. రైతాంగాన్ని అభివృద్ది చేసే దిశగా రైతులకు ఎరువుల భారం కాకుండా రెండు పంటలకు ఎకరానికి ఎనిమిది వేల రూపాయలు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలు కల్పిస్తూ ఒక్కో విదార్థికి సంవత్సరానికి ఒక లక్షా ఇరవై వేల రూపాలయలు ఖర్చు చేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం నేడు గొల్లకుర్మలకు సబ్సిడీపై గొర్లను, మత్సకారులకు చేపపిల్లలు, నాయి బ్రాహ్మణులకు అధునాతనమైన హేర్‌సెలూన్‌లకు రుణాలను, రజకులకు దోబిఘాట్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మరో రెండెళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని బగారు తెలంగాణ రాష్ట్రంచేయడమే లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్యాచరణ చేపడుతూ ముందుకు సాగుతుందని అన్నారు. సమావేశంలో ఎంపీపీ ఇనగంటి ప్రేమలత , జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, మంథని సర్పంచ్ పుట్టశైలజ, టీబీజికెఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, సర్పంచ్‌కొంతం సత్యానారా యణ, ఆకుల బాపు ఎంపీటీసీలు గంట వెంకటరమణా రెడ్డి, దేవి శ్రవంతి-లక్ష్మినర్సయ్య, అనురాధ,ఉపస ర్పంచ్ ఖలీమెద్దీన్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, రమేష్, తాటికొండ శంకర్‌లు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19వార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రాచీన ఆలయాలపై పట్టింపేది..?

● అభివృద్ధి శూన్యం
● సౌకర్యాలు లేక భక్తుల ఇబ్బందులు

రాయికల్: కాకతీయుల కళావైభవానికి ప్రతీక.. కాశీలో ఉన్నటువంటి పంచముఖ లింగం ఉన్న ఏకైక దేవాలయం ఇలా ఎన్నో ప్రత్యేకతలున్న రాయికల్‌లోని త్రికుటాలయం ఆదరణ లేక అభివృద్ధికి నోచుకోవడంలేదు. గతంలో ఆలయ అభివృద్ధికి అరకొర నిధులు మంజూరైనా పూర్తి స్థాయిలో వినియోగించక పోవడంతో ఆలయ చరిత్ర కనుమరుగవుతోంది. క్రీ.శ.1305లో కాకతీయ రాజుల పరిపాలనలో నిర్మితమైన శ్రీచెన్న కేశవనాథ త్రికుటాలయం భక్తుల నిత్యపూజలతో కళకళలాడుతోంది. సుమారు 7వందల ఏళ్ల క్రితం రాయికల్‌లో నిర్మించిన ఈ ఆలయంతోనే రాయికల్ చరిత్ర ముడిపడి ఉంది. ఆలయంలో ఉన్న పంచముఖ లింగం ఎంతో విశిష్టమైంది. ఇలాంటి శివలింగం కేవలం కాశీలోనే ఉండటం విశేషం.

ఈ ఆలయంలో సూర్యనారాయణ స్వామి, సంచముఖలింగం, వెంకటేశ్వరస్వామి ముగ్గురు ఒకే చోట కొలువు దీరడంతో ఈ ఆలయానికి త్రికుటాలయం అని పేరు వచ్చింది. ఆలయ అభివృద్ధికి ఏఎస్ఎల్ పార్శిల్ ఎండీ సీహెచ్ఎస్‌వి కృష్ణారావు నివేదితా దంపతులు, గ్రామస్థుల సహకారంతో ఆలయంలో విగ్రహాల పునఃప్రతిష్ఠ చేసి ఆలయ ప్రాంగణంలోనే నూతనంగా వినాయక ఆలయం సైతం నిర్మించి కొంతవరకు ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. ఇప్పటికీ ప్రభుత్వం నుండి నిధులు లేకపోవడంతో ఆలయం పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడంలేదు.



రాయికల్‌లోని త్రికుటాలయం



ఆలయంలోని పంచముఖ లింగం

అభివృద్ధికి నిధులు కరువు

ఏళ్ల చరిత్ర కలిగిన త్రికుటాలయం పాలకుల నిరాదరణకు గురైంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించినప్పటికీ ఆలయ మరమ్మతులకు నిధులు లేకపోవడంతో పాటు ఆలయ చరిత్రను కాపాడేవారే కరువయ్యారు. గ్రామంలోని పలువురు నాయకులు ఆలయ విశిష్టత కాపాడుతూ పలు ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్పటికీ ప్రభుత్వం నుంచి నిధులు లేకపోవడంతో అభివృద్ధి జరగడం లేదు. పాలకులు స్పందించి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఏనుగు మల్లారెడ్డి,రాయికల్



ఏళ్ల చరిత్ర కలిగిన చెన్నకేశవనాథ ఆలయానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి. అత్యంత పురాతన పంచముఖ లింగం అరుదుగా ఉండే ఆలయాల్లో కేశవనాథ ఆలయం ఒకటి. ఆలయ చరిత్రను కాపాడి అభివృద్ధి చేయాలి. పర్యాటక ప్రాంతంగా గుర్తించి నిధులు మంజూరు చేయాలి.

పర్యాటక ప్రాంతంగా గుర్తించాలి

తుమ్మల సదాశివరెడ్డి(నాని)రాయికల్



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చెన్నకేశవనాథ ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా చూపించారు. నూతన జిల్లాలోనూ పర్యాటక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి. ఆలయ ప్రాంగణంలో గదులు నిర్మించి అభివృద్ధికి నిధులు విడుదల చేసి ఆలయ చరిత్రను కాపాడాలి. ప్రాచీన ఆలయ విశిష్టతను కాపాడాలి.

పంచాయతీ సభ్యులపై డీపీఓకు ఫిర్యాదు

కొడిమ్యాల: మండలంలోని తిప్పయ్యపల్లి గ్రామ పంచాయతీలోని ఇద్దరు సభ్యులపై ఆ గ్రామ ఉపసర్పంచ్ గట్ల మల్లారెడ్డి శనివారం జగిత్యాల డీపీఓకు, కొడిమ్యాల ఎంపీడీఓకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని కొడిమ్యాలలో విలేకరుల సమావేశంలో తెలిపారు. 2013లో ఎన్నికల సమయంలో ఐదవ వార్డు సభ్యురాలు జెట్టి స్రవంతి ప్రమాణ స్వీకారం రోజు సంతకం చేసారన్నారు. అదే గ్రామ పంచాయతీ నుంచి పదవ వార్డు నుంచి ఎన్నికైన ఆమె భర్త జెట్టి మధు స్రవంతి సంతకాలను గ్రామ పంచాయతీ సమావేశాలకు రానప్పటికీ ఏజెండా బుక్, హాజరు రిజిస్టర్‌లో ఫోర్జరీ చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల ముందు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా పట్టించుకోవటంలేదన్నారు. విచారణ నిర్వహించి వారి సభ్యత్వాలను రద్దు చేయాలని కోరారు. ఆయన వెంట పూదూర్ సింగిల్ విండో డైరెక్టర్ మ్యాకల మల్లేశం, బాసం పర్శరాములు ఉన్నారు.



డీపీవోకు పిర్యాదు చేస్తున్న ఉప సర్పంచ్

జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు

● రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు ● శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు 1000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



మెట్‌పల్లిలో వర్షం



జగిత్యాలలోని హౌసింగ్ బోర్డులో రోడ్డుపై పడిపోయిన చెట్టు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జిల్లాలో శనివారం విస్తృతంగా వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శుక్రవారం రాత్రి మొదలైన వర్షం శనివారం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. కొన్ని చోట్ల భారీ వర్షం కురియడంతో చెట్లు నేటమట్టం అయ్యాయి. దీనికి తోడు పట్టణ ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడటంతో భారీ వర్షం కురిసింది. అయితే రానున్న 48 గంటల్లో అల్ప పీడనంగా మారే అవకాశం ఉండగా భారీ వర్షాలు నమోదవుతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. జగిత్యాల, గొల్లపల్లి, పెగడపల్లి, మల్యాల, సారంగాపూర్, రాయికల్, ధర్మపురి, మేడిపల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. జగిత్యాల పట్టణంలో భారీ వర్షానికి హౌజింగ్ బోర్డులో చెట్టు విరిగి ప్రధాన రహదారిపై పడిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగగా, స్థానికులే చెట్టును కొట్టేశారు. పోచమ్మవాడ, విద్యానగర్, సార్గమ్మ సంద ప్రాంతాల్లో రోడ్లపైనుంచే నీరు ప్రవహించింది. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం వల్ల జనం తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. రోడ్లన్నీ బురదమయం కావడంతో ఇబ్బందులు పడ్డారు. అయితే భారీ వర్షం వల్ల రైతులకు కొంత ఊరట కలిగినట్లయింది. వేసిన వరి, మొక్కజొన్న, పసుపు పంటలకు నీరు అందక ఇబ్బందులు పడుతుండగా, ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం లభించినట్లయింది.



జగిత్యాలలో వర్షపు నీరు

జగిత్యాలలో అత్యధికంగా 2 సెం.మీ.

జగిత్యాలలో అత్యధికంగా 2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. జగిత్యాలలో 20.6 మి.మీ., సారంగాపూర్‌లో 13.8 మి.మీ., రాయికల్‌లో 10.2 మి.మీ., ధర్మపురిలో 9.8 మి.మీ., గొల్లపల్లిలో 14.8 మి.మీ., పెగడపల్లిలో 15.4 మి.మీ., మల్యాలలో 16.6 మి.మీ., కొడిమ్యాలలో 7.6 మి.మీ., వెల్గటూర్‌లో 18.2 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. అయితే ఎక్కడా, ఎలాంటి ఆస్తినష్టం జరుగలేదని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

శ్రీరాంసాగర్‌కు వెయ్యి క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

శ్రీరాంసాగర్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్ట్‌లోకి శనివారం స్వల్పంగా వర్షపు నీరు వచ్చింది. ఎడతెరపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల శనివారం ప్రాజెక్ట్‌లోకి వెయ్యి క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్ట్ నీటిమట్టం 9.214 టీఎంసీ (1054.90 అడుగులు)లుగా ఉంది. గత ఏడాది ఆగస్టు 19న ప్రాజెక్ట్ నీటిమట్టం 40.203 టీఎంసీ(1075.20 అడుగులు)లు ఉంది.

మొక్కలు మనిషి మనుగడకు జీవనాధారం

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు

గొల్లపల్లి : మొక్కలు మనిషి మనుగడకు జీవనాధారంగా నిలుస్తున్నాయని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలంగాణకు హరిత హారం పథకం మూడో విడతలో భాగంగా ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లు, విద్యార్థులతో కలిసి చంద్రశేఖర్ రావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ హరిత హారం పథకంలో విద్యార్థులు భాగస్వాములై ప్రతి ఒక్కరు ఐదేసి చొప్పున మొక్కలు నాటడమే కా కుండా తమ పెద్దవాళ్లతో పాటు చుట్టుపక్కల వారితో మొక్కలు నాటించి చెట్లుగా ఎదిగేవరకు సంరక్షించేలా చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. అంతకుముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను ఎస్ఎంసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లు, వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మాలోతు భాషు నాయక్, ఎస్ఎంసీ చైర్మన్ మారంపల్లి బాబు, ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, సర్పంచ్ చెవులమద్ది అమ్మాయిహన్మాండ్లు, ఎంపీటీసీ ముస్కు జలజలింగారెడ్డి, ఉప సర్పంచ్ కసుకుర్తి లింగారెడ్డి, ముస్కు నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకశక్తిలో ఆరో తరగతి విద్యార్థి ప్రతిభ



జయంత్ జ్ఞాపకశక్తిని పరీక్షిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల: పట్టణానికి చెందిన జయంత్ అనే ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి జ్ఞాపకశక్తిలో ఎంతో ప్రతిభ కనబరుస్తున్నాడు. ఎంతటి సమాచారమైనా గుర్తు పెట్టుకొని టకటకా సమాధానం చెప్పేస్తూ అబ్బురపరుస్తున్నాడు. శనివారం పట్టణంలోని దిశా మెమొరీ ట్రైనింగ్ సెంటర్‌లో పలువురు ప్రముఖులు జయంత్ జ్ఞాపకశక్తిని పరీక్షించారు. ఆవర్తన పట్టికలో ఉండే 118 రసాయన మూలకాలను వరుస క్రమంలో కేవలం 97 సెకన్లలోనే చెప్పేసి ఆకట్టుకున్నాడు. కేవలం ఒకసారి చదివితే చాలు మళ్లీ మళ్లీ చెప్పుతూ తన ప్రతిభను చాటుతున్నాడు. కాగా ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు జయంత్ ప్రతిభను 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు'కు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు.



కోలాటంపై క్రేజ్...

సుల్తానాబాద్: ఇటీవల కాలంలో కోలాటంపై మహిళల్లో ఆసక్తి పెరిగింది. బృందాలుగా ఏర్పడి కోలాటంలో శిక్షణ పొందుతూ ప్రదర్శనలిస్తున్నారు. భక్తిభావంతో కూడుకున్న ప్రదర్శనలకు కొందరు ప్రాధానత్య ఇస్తుండగా... మరి కొందరు వేడుక ఏదైనా తమ ప్రదర్శన ఇస్తున్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన 27 మంది మహిళలు శ్రీ వేణుగోపాలస్వామి కోలాట బృం దంగా ఏర్పాటయ్యారు. మూడేళ్ల క్రితం శిక్షణ పొంది ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. ప్రముఖ దేవాలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాల్లో, ముఖ్యమైన రోజుల్లో వీరు ప్రదర్శనలు ఇస్తున్నారు. 2015లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో వీరు తొలి ప్రదర్శన ఇచ్చారు. అలా అంచ లంచెలుగా తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో పాల్గొనే వరకూ ఎదిగారు. తిరుమలలో జరిగే ఉత్సవాల్లోనైనా వీరి బృందం ప్రదర్శన ఇవ్వడానికి ఆసక్తి చూపుతారు. సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల మానేటి రంగనాయకుల స్వామి బ్రహ్మోత్సవాలు వైభ వంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భం గా స్వామి వారి వాహన సేవలో కోలాట ప్రదర్శన ఆకట్టుకుంటుంది. ఇలా వీరి ప్రదర్శనలు కరీంనగర్ వరహస్వామి ఆలయం, చిన్నకలువల శ్రీసీతారామ, ముప్పిరితోట వెంకటేశ్వర ఆలయంతోపాటు రాష్ట్రంలోని పలు ఆలయాల్లో ప్రదర్శనలు ఇస్తున్నారు. బ్రహ్మోత్సవాలు, దసరా, వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవం, దేవీ నవరాత్రి ఉత్సవాలు, శ్రీసీతారాముల కల్యాణోత్సవంతోపాటు ఆలయాల్లో జరిగే ఉత్సవాల్లో సుల్తానాబాద్ వేణుగోపాలస్వామి కోలాట బృందం ప్రదర్శనలు ఆధ్యాత్మిక శోభను సంతరిస్తాయి.

● బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ ● పలు ప్రముఖ ఆలయాల్లో ప్రదర్శనలు ● గ్రూపులుగా ఏర్పడిన మహిళా బృందాలు
● రేగడిమద్దికుంటలో అత్యధిక గ్రూపులు ● ఖర్చుకు వెరవకుండ నేర్చుకుంటున్న మహిళలు



బ్రహ్మోత్సవాలలో మహిళల కోలాట ప్రదర్శన



:రేగడిమద్దికుంటకు చెందిన కోలాట బృందం

● నెల రోజుల శిక్షణ...

కోలాటం నేర్చుకునేందుకు మహిళలు వీణవంక మండల కేంద్రానికి చెందిన సమ్మయ్య అనే శిక్షకున్ని ఎంచుకున్నారు. నెల రోజులపాటు శిక్షణ ఉంటుంది. పదిహేను, ఇరవై రోజుల్లోనే వీరు శిక్షణ పూర్తి చేస్తూ ప్రదర్శన ఇస్తు న్నారు. కోలాటం శిక్షణ ఇచ్చినందుకు ఒక్కొక్క మహిళ రూ.400 ఇస్తున్నారు. ఒక బృందంలో 24 మంది శిక్షణ పొందుతారు. వీరు శిక్షణ అనంతరం ప్రదర్శనల కోసం చీరెలు, గాజులు, కాళ్లకు గజ్జెలు, ఒంటికి ఆభరణాలు, కోలలు, ఇతరత్ర మూడు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. తొలి ప్రదర్శనలో బోనాలను, బతుకమ్మలను ఎత్తుకునేందుకు మరో నలుగురు మహిళలను ఎంచుకుంటున్నారు. వీరికి డ్రెస్‌లు, ఇతర పరికరాలను ఈ కోలాటం బృందం వారే సమకూర్చుతున్నారు.

గ్రామగ్రామాన కోలాటాలు

ఏడాది నుంచి కోలాటాల సంస్కృతి గ్రామల్లో విస్తరించింది. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు కోలాటం నిర్వహిస్తున్నారు. కోలాటంపై క్రేజ్ పెరగడంతో బాలికలు మొదలుకొని గృహిణిల వరకూ ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలోని రేగడిమద్దికుంటలో బృందాలుగా ఏర్పడి నెల రోజులపాటు శిక్షణ పొందారు. అందరూ ఒకే రకమైన చీరలు ధరించి తమ తొలి ప్రదర్శనలను గ్రామదేవతకు ఇస్తున్నారు. ఇప్పటికీ 20 బృందాలు ఇలాగే చేశారు. ఇంకా శిక్షణ పొందే వారు ముందుకు వస్తూనే ఉన్నారు. మద్దికుంట, మల్లయ్యపల్లిలో చిక్కుడు రాజన్న ఆధ్వర్యంలో కోలాట బృందానికి అంకుర్పారణ జరిగింది. అనంతరం మూడు నెలల సమయంలో మరో 19 బృందాలు ఏర్పడటం, ప్రదర్శనలు ఇవ్వడం గమనార్హం. గ్రామాల్లో జరిగే కొలుపులు, పెద్దమ్మ జాతరలు, ఎల్లమ్మ పట్నాలు, పోచమ్మబోనాలు వంటి వేడుకల్లో తమ ప్రదర్శనలతో కనువిందు చేస్తున్నారు.

● ఆలయాల్లో కోలాటం ప్రదర్శనలు

వేణుగోపాల స్వామి కోలాటం బృందానికి చెందిన మహిళలు కేవలం ఆలయాల్లో జరిగే వేడుకల్లో మాత్రమే తమ కళను ప్రదర్శిస్తారు. రెండేళ్ల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంతో పాటు, యాదగిరి గుట్ట లక్ష్మీనృసింహస్వామి, పెద్దపల్లి, గోదావరిఖని, చిన్నకలువల, నీరుకుల్ల, ముప్పిరితోట, దేవునిపల్లి, వేముల వాడ, సిరిసిల్ల ఆలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని కోలాటం ప్రదర్శించారు.



ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం
పల్లా అన్నపూర్ణ, వేణుగోపాలస్వామి కోలాట బృందం



రెండేళ్ల క్రితం వైశ్యభవన్‌లో గోదావరిఖనికి చెందిన వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి శిక్షణలో కోలాటం నేర్చుకున్నాం. అప్పట్నుంచి అనేక దేవాలయాల్లో జరిగిన బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. స్వామి ముంగిట ప్రదర్శన ఇవ్వడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని, మనఃశాంతి పొందుతున్నాం.

తొలి ప్రదర్శన తిరుమలలో: రామిడి లత



శిక్షణ ఇచ్చిన గురువులు వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డిలు మాకు తిరుమలలో పాల్గొనే అవకాశం కల్పించారు. గతేడాది బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తమి రోజున వెంకటేశ్వరస్వామి ఎదుట తొలి ప్రదర్శన ఇచ్చాం. ఆ అనుభూతి ఇప్పటికీ మా హృదయాల్లో నిలిచిపోయింది. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు, దేవీ నవరాత్రులు, బతుకమ్మ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, గోదాకల్యాణం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవాల్లో కోలాటం ప్రదర్శిస్తాం.

దేవుడి సేవకే అంకితం..:నరహరి సరోజన



సేవా దృక్పథం, భక్తిభావంతో కోలాటం కళను నేర్చుకున్నాం. తమ కళ, ప్రదర్శనలు వేణుగోపాలస్వామికే అంకితం. ఈ ఆలయంలో స్వామి ఉత్సవాలు కన్నుల పండువగా ఉండేందుకు ప్రదర్శనలిస్తూ స్వామి వారిని కీర్తిస్తూ, స్మరిస్తూ భగవంతుడి సేవలో గడుపుతున్నాం. ఆలయాల్లో ప్రదర్శన ఇస్తే మానసికోల్లాసం, ప్రశాంతత చేకూరుతోంది.

బతుకమ్మకు ప్రత్యామ్నాయంగా ఉంటుందని
మెంగని నీలవేణి




బతుకమ్మ సందర్భంగా కోలాటం ప్రదర్శన ఉంటే బాగుంటుందని నేర్చుకున్నాం. నెలరోజులు శిక్షణ పొందాం. ఒక్కొక్క బృందం 30 నుంచి 50 వేలు ఖర్చు చేసి చీరలు, ఆభరణాలు సమకూర్చుకున్నాం. గ్రామాల్లో పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో కళను ప్రదర్శిస్తున్నాం. బోనాలు, పోచమ్మ, పెద్దమ్మ దేవతల కొలుపులు, జాతరల సమయంలో కోలాట బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

అత్యధికంగా కోలాట బృందాలు
ముదురు కోళ్ల లలిత, రేగడిమద్దికుంట



రేగడిమద్దికుంటలో అత్యధిక కోలాటం బృందాలున్నాయి. ఒక్కొక్క గ్రూపునకు 25 మంది చొప్పున 20 బృందాలు శిక్షణ పూర్తి చేసుకున్నాయి. ఆరు నెలల నుంచి మహిళలు ఆసక్తిచూపారు. మల్లయ్యపల్లె చిక్కుడు రాజన్న బోడపట్ల రజని తొలిసారిగా కోలాటంపై ఆసక్తి చూపి వీణవంకకు చెందిన సమ్మ య్య ద్వారా శిక్షణ పొందారు. తొలి ప్రదర్శన గ్రామదేవతకు ఇస్తూ ఆరోజు గ్రామంలో బోనాల పండుగ చేసుకుంటాం.

కోలాటం శిక్షణనే జీవనోపాధిగా
దాసారపు సమ్మయ్య, శిక్షకులు వీణవంక



కళనే నమ్ముకున్నా. తెలంగాణ ఉద్యమంలో ధూందాంలో కీలకపాత్ర పోషించా. కుటుంబ పోషణకు కోలా టం నేర్పించడం జీవనోపాధిగా ఎంచుకున్నాను. ఒక్కో బృందంలో 25 నుంచి 50 మంది ఉంటారు. ఒక్క బృందానికి నెల రోజులు శిక్షణ ఇస్తా. ఇప్పటి వరకు కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్‌తో దాదాపు వంద బృందాలకు కోలాటం నేర్పించా.

కరువు కల్లోలం...

● ఎటు చూసినా బీడు భూములే
● 50ఏళ్ల క్రితం ఉత్తర తెలంగాణలో దుర్భర పరిస్థితులు
● ఉపాధి కోసం వలసలు ● శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో జీవితాల్లో వెలుగులు



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ ప్రజలకు వరప్రదాయనిగా నిలిచింది. ఒకప్పుడు కరువు కాటకాలతో ఉన్న ఈ ప్రాంతం నేడు పచ్చదనం పరుచుని తెలంగాణ ధాన్యాగారంగా పేరుగాంచింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయగోదావరి జిల్లాల మాదిరిగా తెలంగాణలోని ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతాలైన కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి వరిసాగులో గుర్తింపు పొందాయి. ఎస్సారెస్పీ నిర్మాణంతో ఉపాధి, ఉద్యోగావకాశాలు, వ్యాపారాలు పెరిగాయి. పట్టణీకరణ పెరిగి జీవనప్రమాణాల్లో మార్పులు వచ్చాయి. ధాన్యరాశులు పండించిన శ్రీరాంసాగర్ నేడు నీరు లేక వెలవెలా పోతోంది. వర్షాభావ పరిస్థితులు ఒకవైపు, ఎగువన గోదావరిపై ప్రాజెక్టులు కట్టడంతో ఎస్సారెస్పీలోకి నీటి రాక తగ్గిపోయింది. ప్రాజెక్టు నిండక ఆయకట్టు రైతుల్లో ఆందోళన మొదలైంది. తాగు, సాగు నీటికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'పునర్జీవం' పేరుతో 1000 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఆగస్టు 10న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పోచంపాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణానికి ముందు, తర్వాత పరిస్థితులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం..



ఆంధ్రజ్యోతి, జగిత్యాల : యాభై ఏళ్ల క్రితం ఉత్తర తెలంగాణ కరువు, కల్లోలిత ప్రాంతంగా ఉండేది. పంటలు లేక భూములన్నీ బీడుగా ఉండేవి. సాగునీరు లేక జొన్న, మొక్కజొన్న పంటపైనే ఆధారపడి బతికేవారు. కరువు, కాటకాలతో ఇక్కడ ఉండలేక ముంబాయి, షోలాపూర్ లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారు. ఉన్న ఊరిని వదిలిన ప్రజలు ఎన్నో కష్టాలతో బతుకు వెళ్లదీశారు. గంజి మెతుకులు, గట్కా తిని బతికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో సాగునీరు లేక బంగారు పంటలు పండే భూములన్నీ బీడుగానే ఉండేవి. సాగునీరు లేకతినడానికి తిండి కూడా దొరికేది కాదు. ఏ పూటకు ఆ పూట అన్నట్లు కొందరు దంపుడు బియ్యం తింటుండేవారు. ఇంకొందరు గట్కానే రెండు పూటలా తింటుండేవారు. మరికొందరు అయితే ఏకంగా జొన్న అంబలి చేసుకుని బతుకుతుండేవారు.ఇలా ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో ఉండేది. ఎక్కడో కొందరు మోతుబరి రైతులు తప్పితే గుంటెడు భూమిలో పంటసాగు చేసుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతుండేవారు. జీవనోపాధి కోసం ఈ ప్రాంతంలోని చాలా మంది గత్యంతరం లేక వలసబాట పట్టారు. 1960కి ముందే ముంబాయి, సోలాపూర్ లాంటి ప్రాంతాలకు పెద్ద సంఖ్యలోనే వలసలు వెళ్లారు. పూర్వ కరీంనగర్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో గొల్లపల్లి, పెగడపల్లి, ధర్మపురి, మల్యాల, జగిత్యాల ప్రాంతాల వారు ముంబాయికి వలస వెళ్లి అక్కడే కూలీనాలీ చేసుకుని బతికారు. జగిత్యాల ప్రాంతం నుంచి ఒకప్పుడు ముంబాయికి వలస వెళ్తే ఇప్పుడు దుబాయ్‌లాంటి ప్రాంతాలకు వెళ్తున్నారు. ఇక్కడి యువకులు ముంబాయి వెళ్లి అక్కడ ట్యాక్సీ క్లీనర్లుగా, ఇంట్లో పని మనుషులుగా చేస్తుండేవారు. కొందరు మహిళలు ముంబయిలో ఇంటి పని చేయడానికి కూడా వెళ్లారు. కొందరు సోలాపూర్ వెళ్లి అక్కడ సాంచెలు నడుపుతుండేవారు.




1970 తర్వాత మారిన పరిస్థితి

ఉత్తర తెలంగాణ రైతుల పరిస్థితి 1970 తర్వాత పూర్తిగా మారింది. కాకతీయ కాలువ నిర్మాణం ఇక్కడి ప్రాంతవాసుల జీవనశైలిలో మార్పు తెచ్చింది. శ్రీరాంసాగర్ నుంచి కాకతీయ కాలువ ద్వారా నీరు రావడంతో ఇక్కడి రైతులు రెండు పంటలు పండిస్తూ వచ్చారు. మొదట్లో జొన్న, మొక్కజొన్న పంటను పండించిన ఈ ప్రాంతవాసులు 1990 తర్వాత వరిధాన్యం వైపు మొగ్గు చూపారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జగిత్యాల ప్రాంతంలో వరి, మొక్కజొన్నతో పాటు పసుపు పంట కనిపిస్తుంది. జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పంటల సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలోని రైతులకు దీటుగా శ్రీరాంసాగర్ ఆయకట్టు రైతులు వరిపంట పండిస్తున్నారు.

ఒక్కపూట అన్నం దొరకలేదు..: లక్కం రాజయ్య, లక్ష్మీపూర్




యాభై ఏళ్ల క్రితం ఒక్కపూట తినడానికి అన్నం దొరకలేదు. గట్కా వండుకుని తినేవాళ్లం. పెద్ద కుటుంబమైతే ఒక పూట గంజి మెతుకులతోనే వెళ్ల దీసేటోళ్లు. కొడుకులు పెద్దగా అయింద్రంటే ఏదో పని చే సేటోళ్లు. భూములు దున్నుకుందామంటే నీళ్లు లేవు. ఇక్కడి నుంచి ఎక్కువగా బొంబాయికే వలసలు పోయింద్రు. అప్పటి ఇబ్బందులు ఇప్పుడు ఏమాత్రం లేవు. ఎన్నో సౌకర్యాలు వచ్చిన యి.





రైతుల్లో చిగురించిన ఆశలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన పడటంతో ఉత్తర తెలంగాణ రైతుల్లో ఆశలు చిగు రించాయి. కాలువల నిర్మాణం సాగుతున్నకొద్దీ ఆయకట్టు ప్రాంత రైతుల్లో పరిస్థితి మారింది. ఉపాధి కోసం వలస వెళ్లిన ఎందరో మళ్లీ ఇంటిదారి పట్టారు. నీరు లేక బీడులుగా మా రిన భూములు కాలువలతో బంగారు నేలలుగా మారాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది పడి 54 ఏళ్లు అవుతోం ది. అయితే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీతో పాటు మరికొన్ని ప్రాజెక్ట్‌లు నిర్మించడంతో ఇప్పుడు ఉత్తర తెలంగాణ వరప్రదాయిని తన ఉనికి కోల్పోతోంది. ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రాకపోవడంతో ఆయకట్టు భూములన్నీ బీడుగానే మారుతున్నాయి. అయితే ఇటీవల తెలంగాణ ప్రభుత్వం శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం పేరిట రూ.1000 కోట్లతో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఆగస్టు 10న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పోచం పాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఇది పూర్తయితే ప్రాజెక్టు నీటితో కళకళలాడనుంది.



స్వచ్ఛంద సేవకుడు..హరిత ప్రేమికుడు..

సొంత ఖర్చులతో మొక్కల పెంపకం



ఎల్లారెడ్డిపేటలో మొక్కలు నాటుతున్న వెంకట్‌రెడ్డి దంపతులు

ఎల్లారెడ్డి పేట: స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ఆయన ముందుంటాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంనూ మమేకమవుతున్నాడు. సొంత ఖర్చుతో 3 వేల మొక్కలను కొనుగోలు చేసి వాటిని పలుచోట్ల నాటించాడు... ఎల్లారెడ్డిపేటకు చెందిన నేవూరి వెంకట్‌రెడ్డి అనే సామాజిక కార్యకర్త ఇప్పటికే పలు సమాజహిత కార్యక్రమాలలో భాగస్వామి అవుతూ పలువురి మన్ననలు అందుకున్నాడు. మొక్కల పెంపకంలోనూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. వెంకట్‌రెడ్డి సొంత ఖర్చులతో మొక్కల నాటడం, వాటిని సంరక్షించడం ఓ బాధ్యతగా తీసుకున్నాడు. గత ఏడాది హైదరాబాద్‌లోని తెల్లాపూర్ నర్సరీ నుంచి తొమ్మిది రకాల 3 వేల మొక్కలను కొనుగోలు చేసి సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన రహదారి, నెహ్రూ విగ్రహం నుంచి గ్రామపంచాయితీ వరకు అలాగే పాత బైపాస్ మార్గంలో రోడ్డునకు ఇరువైపులా నాటించాడు. వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీళ్లు పోయిస్తూ పోషిస్తున్నాడు. సుమారు 8 లక్షల రూపాయలు వెచ్చించి మొక్కల సంరక్షణ కోసం ట్రీగార్డులను సైతం ఏర్పాటు చేశాడు. అదేవిధంగా మూడోవిడత తెలంగాణ హరితహారం కార్యక్రమంలోనూ కొరుట్లపేట వననర్సరీ నుంచి 5 వేల మొక్కలను తీసుకువచ్చి గ్రామపంచాయతీ సమష్టి సహకారంతో ఎల్లారెడ్డిపేట కిషన్‌దాస్ పేట, కిష్టంపల్లి ప్రాంతాల్లో మొక్కలు నాటించారు. నేవూరి వెంకట్‌రెడ్డి తన తల్లిదండ్రుల పేరిట ట్రస్టు నెలకొల్పి నిరుపేద యువతుల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు, బట్టలను పంపిణీ చేస్తున్నాడు. అదేవిధంగా ప్రతిఏటా వేసవిలో ట్యాంకరు ద్వా రా గ్రామ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాడు. ఇటీవలే స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట 'గరీబ్ కీ దివార్' అనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేదవారికి కావలసిన దుస్తులు అందేలా చేస్తున్నాడు. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకున్న పలువురు వారి ఇళ్లల్లో ఉండే పాత బట్టలను తీసుకవచ్చి పేదవారికి ఇస్తూ తమవంతు సహకారం అందిస్తున్నాడు. వెంకట్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఉత్తమ సామాజిక సేవకుడి అవార్డును అందజేసింది. హైదరాబాద్‌లో గత ఏడాది వచ్చిన వరదలకు బాధితులకు పులిహోర ప్యాకెట్లు, దుస్తులు అందించాడు..




మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత
నేవూరి వెంకట్‌రెడ్డి, సామాజిక కార్యకర్త



మొక్కల సంరక్షణను ప్రతివ్యక్తి సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.. రూ.8లక్షలతో ట్రీగార్డులను కొనుగోలు చేసి ఏర్పాటు చేశా. ఇందులో డాక్టర్ సత్యనారాయణస్వామి రూ. 50 వేలు విరాళంగా అందివ్వగా అదేవిధంగా ఐకేపీలో పనిచేస్తున్న సీఏ మంగ్యానాయక్, రూ.10వేలు అందించారు. మిగతా తన సొంత డబ్బులతోనే ట్రీగార్డులను పెట్టించాను. రెండేళ్ల క్రితం నాటిన మొక్క లు పెరిగి పెద్దవిగా అవుతుండడం ఎంతో సంతోషంగా ఉంది.

సమాజసేవలో ముందు..: గాండ్ల సత్యనారాయణ



నేవూరి వెంకట్‌రెడ్డి సమాజసేవలో ముందుంటూ అందరి అభిమానాన్ని చురగొంటున్నాడు. ఆయన కృషితోనే రోడ్డుకిరువైపులా మొక్కలతో పచ్చదనం పరుచుకుంది.. వీటి వల్ల ఎంతో మేలు జరుగుతుంది. మొక్కలను నాటడమే కాకుండా పేదలకు బియ్యం పంపిణీ,పెళ్లిళ్లకు పుస్తెమట్టెలను పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలస్తున్నాడు.

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





